APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శుక్రవారం | 31 జులై 2026 | సంపుటి : 17 | సంచిక : 319 | పేజీలు : 12 | వెల : 5/-



చైనా నుంచి ఇరాన్‌కు ఆయుధాలు 2 లో..

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

## వందేమాతరం గీతానికి పార్లమెంట్ ఆమోదం



### లోక్‌సభలో ఆమోదం పొందిన బిల్లు

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** వందేమాతరం గేయాన్ని అవమానించడం నేరంగా పరిగణించే బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. రాజ్యసభలో ఆమోదం పొందిన బిల్లుకు లోక్‌సభ కూడా తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో త్వరలో ఇది చట్ట రూపం దాల్చనుంది. ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ నేడు మూజువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. జాతీయ గేయాన్ని అవమానించడం నేరంగా పరిగణించేలా నేషనల్ ఆనర్ యాక్ట్-1971 చట్టంలో మార్పుల కోసం కేంద్రం తాజా బిల్లును తీసుకొచ్చిన విషయం తెలిసిందే. రాజ్యాంగం, జాతీయ జెండా, జాతీయ గీతాన్ని అవమానించిన వారికి ప్రస్తుతం గరిష్ఠంగా మూడేళ్ల వరకూ జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది. ఇకపై జాతీయ గేయాన్ని అవమానించిన వారికి కూడా ఇదే శిక్ష పడేలా చట్టంలో మార్పులు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపిన ఈ గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో కేంద్రం

మిగతా 2వ పేజీలో..

## ప్రధాని మోదీ రాజీనామా?

- సోషల్ మీడియాలో ప్రధాని రాజీనామా లేఖ
- ఫేక్ లేఖగా గుర్తించిన కేంద్ర సంస్థ పిఐబి
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేసినట్లు ఆయన సంతకంతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న లేఖ పూర్తిగా ఫేక్ అని కేంద్ర ప్రభుత్వ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం నిర్ధారించింది. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి అలాంటి లేఖ ఏదీ విడుదల కాలేదని, మోదీ కూడా దానిపై సంతకం చేయలేదని స్పష్టం చేసింది. నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ ఫేక్ లెటర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అధికారిక వర్గాల నుంచి నిర్ధారణ చేసుకోకుండా ఇలాంటి సందేశాలను

మిగతా 2వ పేజీలో..



## పెద్ది ఇక లేరు!

- కనుమూసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి
- గురువారం అర్ధరాత్రి 12.15 గంటలకు పరమపదం
- యశోద ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మరణం
- బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ అనుచరుడిగా గుర్తింపు

**హైదరాబాద్, నీలగిరివార్త :** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్దీ సుదర్శన్ రెడ్డి ఇక లేరు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు పెద్దీ సుదర్శన్ రెడ్డి శుక్రవారం తెల్లవారుజామున 12.51 గంటలకు హైదరాబాద్‌లో కన్నుమూశారు. తీవ్రమైన పల్మనరీ ఎంబోలిజంతో బాధపడుతున్న ఆయన యశోద ఆసుపత్రిలో చికిత్స

మిగతా 2వ పేజీలో..

## మందుగుండు సామాగ్రి వివరాలు భద్రపరచండి

### సుప్రీంలో పెల్లెట్ గన్స్ వినియోగంపై విచారణ



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనల్లో ఢిల్లీ పోలీసులు పెల్లెట్ గన్స్ వినియోగంపై వివాదం నడుస్తోంది. దీనిపై గురువారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. జనసమూహాన్ని నియంత్రించే సమయంలో పోలీసుల బలప్రయోగం ఎలా ఉండాలనే అంశంపై అమలులో ఉన్న గ్రేడెడ్ యూజ్ ఆఫ్ ఫోర్స్ స్టాండింగ్ ఆర్డర్‌ను కోర్టు ముందు సమర్పించాలని ఆదేశించింది. వాడటానికి స్పష్టమైన రూల్స్ ఉండాలని జస్టిస్ బాగ్చీ వ్యాఖ్యానించారు. అదే సమయంలో పెల్లెట్ గన్స్‌నూ పూర్తిగా నిషేధించలేమని చెప్పింది. మరోవైపు పిటిసనర్ల తరుపుణ న్యాయవాది వాదిస్తూ.. ప్రస్తుతం అమలులో ఉన్న మార్గదర్శకాల్లో నిరసనల సమయంలో మెటాలిక్ పెల్లెట్ గన్స్ వినియోగానికి అనుమతి లేదని పేర్కొన్నారు. అయినప్పటికీ అలాంటి ఆయుధాలు వాడకంపై పోలీసుల చర్యలపై విచారణ కోరారు. ఈ వాదనల్ని పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం, క్రౌడ్ కంట్రోల్‌లో బలప్రయోగానికి సంబంధించిన అధికారికి స్టాండింగ్ ఆర్డర్‌ను రికార్డ్‌లో ఉంచాలని ఢిల్లీ పోలీసులను ఆదేశించింది. అత్యవసర పరిస్థితుల్లో పెల్లెట్ గన్స్

మిగతా 2వ పేజీలో..

## విధి నిర్వహణలో భయానికి తావు లేదు

- నిజాయితీగా విద్యుక్త ధర్మం నిర్వహించండి
- సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ జ్ఞానేంద్ర

2 లో..



# తెలంగాణ విద్యారంగం బలోపేతానికి కృషి

- కార్పోరేట్‌కు దీటుగా పాఠశాలల అభివృద్ధి
- పిల్లల భవిష్యత్ తీర్చి దిద్దేందుకే విద్యాశాఖ చూస్తున్నా
- పిల్లలను హాస్టళ్లలో వేయడంతో దెబ్బతింటున్న కుటుంబ బంధాలు
- మండలం క్లస్టర్‌గా విద్యా ప్రణాళిక
- ఉపాధ్యాయుల పదోన్నతలపై అనుమానాలు వద్దు
- 2034 వరకు నేనే సీఎంగా ఉంటా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణను విద్యాపరంగా అగ్రగామిగా నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. స్కూళ్లను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకే రాష్ట్ర బడ్జెట్‌లో ఏకంగా 9 శాతం నిధులను ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. ఓట్ల రాజకీయం కోసం కాకుండా, పిల్లల బంగారు భవిష్యత్తును దిద్ది తీర్చాలనే ఏకైక లక్ష్యంతోనే విద్యాశాఖ బాధ్యతలను తాను స్వయంగా పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. గతంలో ఉన్నవారు ఇరిగేషన్ శాఖను ఎంచుకుంటే, నేను విద్యాశాఖ బాధ్యతను నా వద్దే ఉంచుకున్నా. 80 వేల పుస్తకాలు చదివానన్న నాయకుడి కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయింది. కానీ నా ప్రాధాన్యత ప్రాజెక్టులు కావు, పిల్లల చదువులే అని సీఎం అన్నారు. లక్షల మంది ఇంజనీరింగ్ పట్టాలు పొందుతున్నా, ఉద్యోగానికి దరఖాస్తు రాసుకోలేని పరిస్థితి రాకూడదని, విద్యా ప్రమాణాలను పెంచడమే తమ నైతిక బాధ్యత అని స్పష్టం చేశారు. చిన్నతనంలోనే పిల్లలను హాస్టళ్లలో వేయడం వల్ల కుటుంబ సంబంధాలు దెబ్బ తింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఒంటరిగా పెరిగే పిల్లలు పెద్దయ్యాక తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపే ప్రమాదం

మిగతా 2వ పేజీలో..

## ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలు

- పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
- ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి, ప్రాణహిత నదులు
- మేడిగడ్డ వద్ద వరద ఉధృతితో 85 గేట్లు ఎత్తివేత
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పెరిగిన వరద ఉధృతి
- కడెం జలాశయానికి భారీగా వరదనీరు చేరిక
- భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి మట్టం
- ములుగు జిల్లా బొగత జలపాతం సందర్శన నిలిపివేత



**హైదరాబాద్, నీలగిరివార్త :** వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కారణంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే రానున్న మరో మూడు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణ వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు నదులు, ఉపనదులు పొంగిపొర్లుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ, మహారాష్ట్రల్లోని ఎగువ ప్రాంతాల్లో వర్షాపాతం తీవ్రమవడంతో గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో రాష్ట్రంలోని పలు కీలకమైన నీటిపారుదల ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో జలాశయాలు సంతరించుకుంటున్న జలకళ రైతుల్లోనూ, ప్రజల్లోనూ తీవ్ర ఆనందాన్ని నింపుతోంది. నిజామాబాద్ జిల్లాలోని ప్రతిష్టాత్మక శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం జలాశయంలోకి 12,900 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా, ప్రాజెక్టు నీటి నిల్వ 17.103 టీఎంసీలకు చేరింది. కాకతీయ కాలువ ద్వారా దిగువకు 300 క్యూసెక్కుల


మిగతా 2వ పేజీలో..



## వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో భారీ వర్షాలు

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు
- అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి టెలికాన్ఫరెన్స్

2 లో..



## 16 అడుగులే!

- గణేశ్ ప్రతిమల ఎత్తు మించకూడదని నిర్ణయం
- తయారీదారులను ఆదేశించిన నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్

**హైదరాబాద్, నీలగిరివార్త :** గణేశ్ విగ్రహాల గరిష్ట ఎత్తు 16 అడుగులకు పరిమితం చేయాలని తయారీదారులను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఆదేశించారు. వినాయక చవితి సమీపిస్తుంది. ఈ నేపథ్యంలో విగ్రహాల తయారీ దశ నుంచే భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని వారికి స్పష్టం చేశారు. గణేశ్ ఉత్సవాలపై హైదరాబాద్ పోలీసులు ముందస్తు సన్నాహాలు

మిగతా 2వ పేజీలో..

## మోడీ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మారాలి

- ప్రధాని పదవికి మోడీ రాజీనామా చేస్తేనే మంచిది
- రాష్టాల్లో విద్యార్థులను వేధిస్తే మళ్లీ ఆందోళన తప్పదు
- కాక్రోచ్ జనతా పార్టీ చీఫ్ అభిజిత్ దీప్కే హెచ్చరిక




**పుణె, నీలగిరివార్త డెస్క్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన పదవికి రాజీనామా చేసి సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మారాలని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఎద్దేవా చేశారు. దేశాన్ని పాలించడం కంటే ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మోదీ బాగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రధాని పదవికి రాజీనామా చేసి దేశాన్ని నడిపే బాధ్యతను మరో నాయకుడికి అప్పగించాలన్నారు. ఢిల్లీలో నిరసనలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత తొలిసారి తన స్వస్థలమైన

మిగతా 2వ పేజీలో..

## సర్‌తో పథకాలకు సంబంధం లేదు

- ప్రజలు అనవసర అపోహలకు గురికావద్దు
- ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి స్పష్టీకరణ



**హైదరాబాద్, నీలగిరివార్త :** రాష్ట్రంలో ఎస్ఐఆర్ పక్రియలో భాగంగా చేపడుతున్న ఓటరు జాబితా సవరణకు, ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ పక్రియ పురోగతిపై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్లతో ఎస్ఐఆర్ పక్రియలో భాగంగా డిజిటలైజేషన్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా

మిగతా 2వ పేజీలో..

# 'ఆపరేషన్ కవచ్' విజయవంతంగా ఏడాది పూర్తి.

**ప్రజలకు రక్షణ కవచంలా, కొండంత ధైర్యంలా కామారెడ్డి పోలీసుల ఏడాది ఆదర్శ ప్రస్థానం**
**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ దిశానిర్దేశంలో**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

'ఆపరేషన్ కవచ్' విజయవంతంగా ఏడాది పూర్తి. కామారెడ్డి పోలీసుల అచంచల విశ్వాస ప్రస్థానం. రాత్రి వేళల్లో జగమంతా నిశ్శబ్దంగా నిద్రకు ఉపక్రమిస్తుంది. పగలంతా రెక్కలు ముక్కలు చేసుకుని శ్రమించిన సామాన్యుడు హాయిగా కనుమూసేవేళ అది. కానీ, అదే సమయంలో నల్లని చీకట్లను చీల్చుకుంటూ, కంటిమీద కునుకు లేకుండా కాపలా కాసే రక్షక పోలీసులు రోడ్లపైకి వస్తారు. వర్షం కురుస్తున్నా, చలి వణికిస్తున్నా.. ప్రజల భద్రతే పరమావధిగా రోడ్లపై పహారా కాసే ఖాకీ సైన్యం అది. కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీయస్ దిశానిర్దేశంలో ప్రీవెంటివ్ పోలీసింగ్ (నేర నియంత్రణ) వ్యూహంతో సరిగ్గా ఏడాది క్రితం 25 జులై 2025 నాడు ప్రారంభమైన "ఆపరేషన్ కవచ్" 24 జులై 2026 నాటికి విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకుంది.

ఈ ఏడాది కాలంలో ఈ వినూతన ఆపరేషన్ నేరగాళ్ల గుండెల్లో వణుకు పుట్టిస్తూనే, ప్రజలకు నమ్మకమైన రక్షణ కవచంగా నిలిచింది. ప్రజలు సుఖంగా నిద్రపోవడానికి పోలీసులు రాత్రంతా నిద్రలేని క్షణాలు గడుపుతూ చేసే వాహన తనిఖీలు కేవలం బాధ్యత మాత్రమే కాదు.. అవి ప్రజల ఆస్తి, ప్రాణాలకు, యువత చెడు దారి పట్టకుండా భరోసా ఇచ్చే అభేద్యమైన కోటలుగా నిలిచాయి.

ఏడాది కాలంలోని ప్రధాన సంఘటనలు.

గంజాయి నిరోధక చర్యలు:

6 ఎన్డీపిఎస్ కేసులు నమోదు.

18 మంది నిందితుల అరెస్టు.

సుమారు 403.405 కిలోల గంజాయి (విలువ సుమారు రూ. 2.01 కోట్లు) స్వాధీనం.

అక్రమ రవాణా నిరోధం:

11 అక్రమ ఇసుక రవాణా కేసులు (8 లారీలు, 3 ట్రాక్టర్లు స్వాధీనం).

3 అక్రమ పశువుల రవాణా కేసులు నమోదు.

3 పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా కేసులు.

లి1 గుట్కా రవాణా కేసు (మొత్తంగా రూ. 43 లక్షల నగదు స్వాధీనం).

మోటార్ సైకిళ్లు దొంగతనాలు, ఆయుధాలు అక్రమ వినియోగం రికవరీ:

18 దొంగిలించిన మోటార్ సైకిళ్లు స్వాధీనం.

5 దేశీయ తుపాకులు, 1 ఎయిర్ గన్ స్వాధీనం.

ఆలయ దొంగతనాలు, ఆస్తి నేరాలు, ఏటీఎం దొంగతనం కేసులు ఛేదించబడి అంతర్‌రాష్ట్ర నేర ముఠాల అరెస్టు.

మానవీయ కోణం:

14 ఏళ్ల బాలుడు మానసికముగా ఆందోళన చెంది సైకిల్ పై గమ్యం లేని ప్రయాణం చేస్తుండగా సురక్షితంగా రక్షించి కుటుంబ సభ్యులకు అప్పగింత.

ఎన్‌ఫోర్స్‌మెంట్ వివరాలు:

మొత్తం 5,16,984 వాహనాల తనిఖీలు.

1,19,052 మందిని పాపిలాన్ పరికరం ద్వారా పరిశీలన.

209 మంది అనుమానితుల గుర్తింపు.

3,572 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు.

నేరాల అణచివేత:

అంతర్‌రాష్ట్ర నేర ముఠాల కార్యకలాపాలు 12 నుండి 2 కి తగ్గింపు.

5 మంది అంతర్‌జిల్లా నేరస్థుల గుర్తింపు.

కోట్ల విలువైన గంజాయి రవాణా భగ్నం: యువత భవిష్యత్తుకు రక్ష

ఇలాంటి మెరుపు వేగమే డ్రగ్స్ మహమ్మారిపై ఉక్కుపాదం మోపడంలోనూ కనిపించింది. నేటి యువతను నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ సంస్కృతిని సమూలంగా తుడిచిపెట్టడమే ధ్యేయంగా పోలీసులు పనిచేస్తున్నారు. ఒడిశా నుండి మహారాష్ట్రలోని నాసిక్‌కు పనసపండ్ల వ్యాపారం మాటున తరలిస్తున్న భారీ గంజాయి రవాణాను అడ్డుకోవడానికి ఎస్పీ ఆదేశాల మేరకు ఆపరేషన్ కవచ్ ప్రత్యేక బృందాలు జాతీయ రహదారి-44 పై పక్కా వ్యూహంతో నిఘా పెట్టాయి. క్యాసంపల్లి రాయల్ ధాబా వద్ద అనుమానాస్పద వాహనాన్ని ఆపి, పనసపండ్ల కింద దాచిన సుమారు 387.128 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన ఈ గంజాయి విలువ అక్షరాలా కోటి తొంభై మూడు లక్షల రూపాయలకు పైమాటే. స్మగ్లర్లు ఎంత తెలివిగా ప్లాన్ వేసినా కామారెడ్డి పోలీసుల ఆపరేషన్ కవచ్ నిశిత నేత్రాల ముందు తలవంచక తప్పలేదు.

అదే విధంగా, నర్సన్నపల్లి చౌరస్తా వద్ద తీవ్రమైన చలిని సైతం లెక్కచేయకుండా రాత్రి డ్యూటీ చేస్తున్న పోలీసులు అనుమానాస్పద ఆటోను తనిఖీ చేసి, సీట్ల క్రింద దాచి తరలిస్తున్న గంజాయిని పట్టుకుని ముగ్గురిని కటకటాల్లోకి నెట్టారు. ఈ తనిఖీలు కేవలం కేసులు పెట్టడానికి కాదు, కొన్ని వందల మంది యువకుల జీవితాలు గంజాయి బారిన పడకుండా, వారి తల్లిదండ్రుల కలలు సాకారం చేయడానికే అని కామారెడ్డి ఆపరేషన్ కవచ్ పోలీసులు నిరూపించారు.

అడవి జంతువుల వేటగాళ్ల ముఠా గుట్టురట్టు: ప్రకృతి సంరక్షణనే ధ్యేయం

నేరగాళ్లనే కాకుండా అడవి జంతువులను వేటాడే ప్రమాదకర ముఠాల ఆటకట్టించడంలోనూ ఆపరేషన్ కవచ్ విజయవంతమైంది. గాంధారి పోలీసులు రాత్రి వేళ మొండి సడక్ చౌరస్తా వద్ద అనుమానాస్పదంగా తిరుగుతూ, పోలీసులను చూసి పారిపోతున్న వేటగాళ్లను వెంబడించి పట్టుకున్నారు. ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస రావు పర్యవేక్షణలో సాగిన ఈ ఆపరేషన్‌లో (8) మంది సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకుని, వారి నుండి (5) నాటుతుపాకులు, (1) ఎయిర్ గన్, భారీగా వేట సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. వన్యప్రాణుల మనుగడకు ముప్పు తెచ్చే ఇలాంటి ముఠాల నెట్‌వర్క్ ధ్వంసం చేయడం ద్వారా పోలీసులు పర్యావరణ పరిరక్షణలో తమ నిబద్ధతను ఆపరేషన్ కవచ్ ద్వారా చాటుకున్నారు.

యజమానికి తెలియక ముందే దొంగలించిన ట్రాక్టర్ రికవరీ: బాధ్యతాయుత పోలీసింగ్‌కు నిదర్శనం

ఈ నిరంతర తనిఖీల వెనుక ఉన్న పోలీసుల నిశిత దృష్టికి నిదర్శనంగా నిలిచింది పోసానిపేట ట్రాక్టర్ దొంగతనం ఉదంతం. రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామానికి చెందిన బండి పెంటయ్య అనే రైతు తన ట్రాక్టర్‌ను వ్యవసాయ పొలం షెడ్డు వద్ద ఉంచగా, జైలులో పరిచయమైన ఘరానా దొంగలు గంద్ర స్వామి, వడ్ల విజయ్ కుమార్ తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో తాళాలు పగులగొట్టి దాన్ని దొంగిలించారు.

కానీ, వారి దురాశ ఎక్కువ సేపు సాగలేదు. సరిగ్గా రెండు గంటల వ్యవధిలో సదాశివనగర్ పద్మజీవాడి ఎక్స్ రోడ్ వద్ద ఆపరేషన్ కవచ్ తనిఖీల్లో ఉన్న గాంధారి ఎస్సై బి. ఆంజనేయులు, వారి సిబ్బంది వెంకటరాములు, హరిలాల్, అహ్మద్ షరీఫ్, రాములు అత్యంత అప్రమత్తతతో ఆ ట్రాక్టర్‌ను అడ్డుకున్నారు. నిందితులను తమదైన శైలిలో విచారించడంతో అసలు దొంగతనం వెలుగులోకి వచ్చింది. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, తన వ్యవసాయ పొలంలో ట్రాక్టర్ దొంగతనానికి గురైందనే విషయం యజమాని పెంటయ్యకు తెలవక ముందే, పోలీసులు ఆ ఐదు లక్షల విలువైన ట్రాక్టర్‌ను రికవరీ చేసి యజమాని ముందు ఉంచారు. ఇది కామారెడ్డి పోలీసుల వేగవంతమైన పనితీరుకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.

హాలీవుడ్ రేంజ్ మిడ్‌నైట్ చేజింగ్: ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణ

పోలీసులు ప్రజలతో ఎంతలా మమేకమవుతారో, ప్రజలకు పోలీసులు ఎంత దగ్గరయ్యారో చూపించే మరో ఉత్కంఠభరిత పోలీస్ చేజింగ్ సంఘటన నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అర్ధరాత్రి వేళ ఆటో దొంగిలించి పారిపోతున్న ఘరానా దొంగలను పోలీస్ సిబ్బంది గుర్తించగా, దొంగలు బైక్‌లపై పారిపోయే ప్రయత్నం చేశారు. పోలీసులు కూడా బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది చీకటిని చీల్చుకుంటూ 8-కిలోమీటర్ల మేర వారిని వెంబడించగా, పోలీసులకు అండగా మాల్తుమ్మెద, పోచారం, జక్కన్నపేట గ్రామస్తులు, యువకులు చేతుల్లో టార్చ్ లైట్లతో రోడ్లపైకి వచ్చారు. ప్రజలు ఉ పోలీస్ సమన్వయంతో సాగిన ఈ ఉమ్మడి వేటలో 43 కేసుల హిస్టరీ ఉన్న ప్రధాన దొంగ చింతా బలరాజ్ సహా నలుగురిని వెంటాడి పట్టుకున్నారు. దొంగిలించిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇది పోలీసులపై ప్రజలకు ఉన్న అపారమైన నమ్మకానికి ప్రతీక.

దేవాలయ చోరీ కేసు గంటల వ్యవధిలోనే ఛేదనం: ప్రజల విశ్వాసమే పరమావధి

దేవాలయాల పవిత్రతను దెబ్బతీసే దొంగల ఆటను కూడా పోలీసులు ముగించారు. సదాశివనగర్ ఎల్లమ్మ గుడిలో చోరీ అని జరిగిన కొన్ని గంటల వ్యవధిలోనే పాత నేరస్థులను పద్మాజీవాడి వద్ద పట్టుకుని, అమ్మవారి వెండి కండ్లు, హుండీ నగదును రికవరీ చేశారు. అలాగే, లింగాపూర్ గ్రామంలో జరిగిన దోపిడీ కేసులో డయల్-100 సమాచారంతో కంట్రోల్ రూమ్ అలర్ట్ అయి, జియో ఫెన్సింగ్ పద్ధతిలో నిందితుడి డ్రెస్ కోడ్ ఆధారంగా వసుంధర వెంచర్ చెక్‌పోస్ట్ వద్ద రాథోడ్ బొజ్జు అనే పాత నేరస్థుడిని చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. ప్రజల ఆస్తులకు నమ్మకమైన కాపలాదారులుగా తామున్నామని పోలీసులు నిరూపించారు.

ఖాకీ గుండెల్లోని మానవత్వం: బాధ్యతాయుతమైన ఆత్మీయ స్పందన

ఖాకీ దుస్తుల వెనుక దాగి ఉన్న మానవీయ కోణాన్ని ఆవిష్కరించే ఘటనలు కూడా ఆపరేషన్ కవచ్‌లో ఎన్నో ఉన్నాయి. తల్లి మందలించిందని మనస్తాపంతో నిజామాబాద్ నుండి సైకిల్‌పై 50ఖఎ ప్రయాణించి, అర్ధరాత్రి వేళ టేక్రియాల్ జంక్షన్ వద్ద ఒంటరిగా, ప్రమాదకర స్థితిలో ఉన్న 14 ఏళ్ల బాలుడిని దేవునిపల్లి ఏరియాలో ఆపరేషన్ కవచ్ పోలీసులు గమనించారు. ఆ అబ్బాయిని ప్రేమతో దగ్గరకు తీసి, అన్నం తినిపించి, కౌన్సెలింగ్ ఇచ్చి తెల్లవారేసరికి కంగారుపడుతున్న తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. ఆ సమయంలో ఆ తల్లిదండ్రుల కళ్లలో కనిపించిన ఆనంద బాష్పాలు జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ దిశానిర్దేశంలో పోలీసుల సేవా నిరతికి దక్కిన గొప్ప పురస్కారాలు. శాంతిభద్రతల పరిరక్షణే కాదు, కుటుంబాల ఆనందం కూడా పోలీసులకు ముఖ్యమేనని ఈ ఘటన నిరూపిస్తుంది.

జాతీయ రహదారి చీఎ-44 పై ప్రాణాల రక్షణ: నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా పోలీసుల యుద్ధం

ఇక రహదారి భద్రత విషయానికి వస్తే, మద్యం మత్తులో వాహనాలు నడిపే డ్రైవర్ల వల్ల అమాయక ప్రయాణికులు బలి కాకుండా ఆపరేషన్ కవచ్ నిరంతరం అడ్డుకుంటోంది. భిక్నూర్ టోల్‌ప్లాజా వద్ద ఎన్‌హెచ్-44 పై నిర్వహించిన ఒకే ఒక్క ప్రత్యేక డ్రైవ్‌లో పోలీసులు ఏకంగా 1,139 వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో శబ్రీజ్ ఖురానా ట్రావెల్స్ బస్సు డ్రైవర్ తాగి వాహనం నడుపుతుండగా పట్టుకున్నారు. బస్సులో ఉన్న 45 మంది అమాయక ప్రయాణికులను సురక్షితంగా వేరే బస్సులోకి తరలించి, సదరు డ్రైవర్‌పై తీసుకుని చేస్తూ కేసు నమోదు చేశారు. అలాగే, కామాక్షి ట్రావెల్స్ బస్సు డ్రైవర్ మద్యం మత్తులో భిక్నూర్ సమీపంలో రోడ్డు భద్రతా డ్రమ్స్‌ను ఢీకొట్టిన ప్రమాదంలోనూ పోలీసులు తక్షణమే స్పందించి, బస్సులో ఉన్న ముప్పై మంది ప్రయాణికులను రక్షించి సురక్షితంగా పంపించారు. ఆ రాత్రి మొత్తం ఇరవై ఏడు మంది మందుబాబు డ్రైవర్లపై కేసులు నమోదు చేయడం ద్వారా ఎందరో కుటుంబాలలో వెలుగులు నిలిపారు.

"చెక్కింగ్ ప్రజల రక్షణ కొరకే... సహకారం యువత భవిష్యత్తు కోసమే!"

ఈ ఏడాది కాలంలో సాధించిన అపూర్వ విజయాల వెనుక ఉన్న కామారెడ్డి పోలీసుల అసలు నినాదం "ప్రజలకు భరోసా-నేరస్థులకు భయం". ఈ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ జిల్లా ప్రజలకు ఒక ఆత్మీయ భరోసా సందేశాన్ని ఇచ్చారు.

"రహదారులపై రాత్రి వేళల్లో పోలీసులు చేసే వాహన తనిఖీలు సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టడానికి కాదని, అవి కేవలం నేరస్థులను, అక్రమ రవాణా, ఆయుధాలను పట్టుకోవడానికి మాత్రమేనని గ్రహించాలి. ప్రతి ఒక్కరూ తమ బిడ్డ క్షేమంగా ఇల్లు చేరాలని, తమ సంపాదన ఇతరుల పాలు కాకుండా ఉండాలని కోరుకుంటారు. ఆ కోరికలను పోలీసులు నిజం చేస్తూ రక్షణ, భద్రత కల్పిస్తున్నారు. నేటి యువత ఉజ్వల భవిష్యత్తును చెడు మార్గాల వైపు వెళ్లకుండా కాపాడటమే మా ప్రథమ కర్తవ్యం. పోలీసులు రాత్రంతా నిద్ర లేకుండా రోడ్లపై గడుపుతున్నది కేవలం ప్రజల ప్రశాంత నిద్ర కోసమే. మీ భద్రత - మా బాధ్యత."

--- యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్, జిల్లా ఎస్పీ

ఈ ఆపరేషన్లలో అసాధారణ ప్రతిభ చూపిన అధికారులను, సిబ్బందిని ఎస్పీ స్వయంగా కార్యాలయానికి పిలిపించి నగదు పురస్కారాలతో సత్కరించడం వారి బాధ్యతను మరింత పెంచింది. ఆపరేషన్ కవచ్ అనేది కేవలం ఒక తనిఖీ కార్యక్రమం మాత్రమే కాదు.. గడిచిన సంవత్సర కాలంగా కామారెడ్డి జిల్లా ప్రజల సుఖసంతోషాల వెనుక నిలిచిన అభేద్యమైన రక్షణ కవచం అని తెలియజేశారు.









# అభినందనీయం ఆదర్శప్రాయం - డి.ఎఫ్.ఓ రాహుల్ కిషన్ జాదవ్..

**పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత - జీఎం రాధాకృష్ణ.**

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**



: పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించే లక్ష్యంతో సింగరేణి సంస్థ అధ్వర్యంలో మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా పరిధిలోని కాసిపేట రెండవ గని ప్రాంగణంలో గురువారం మెగా ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా అటవీ శాఖ అధికారి డి.ఎఫ్.ఎస్/ డి.ఎఫ్.ఒ రాహుల్ కిషన్ జాదవ్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, అటవీశాఖ అధికారులు విజయకుమార్, పూర్ణ చందర్, సర్వేశ్వర రావులు ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రాహుల్ కిషన్ జాదవ్ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో సింగరేణి ఉద్యోగులు, ముఖ్యంగా మహిళా కార్మికులు అత్యంత ఉత్సాహంతో ముందుకు వచ్చి మొక్కలు నాటడంలో భాగస్వాములు కావడం ఎంతో అభినందనీయం ఆదర్శప్రాయం అన్నారు. ఒక మొక్కను నాటడం అంటే ఒక ప్రాణాన్ని నిలబెట్టడంతో సమానం అని సృష్టిలోని జీవకోటికి ప్రాణాధారం పచ్చదనం అన్నారు. మారుతున్న వాతావరణ మార్పులను తట్టుకోవాలన్నా, కాలుష్య రహిత వాతావరణాన్ని అందించాలన్న ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో, పని ప్రదేశాల్లో మొక్కలు నాటాలని. మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా భావించాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు ఇస్తున్న ప్రాధాన్యత ఎంతో ఆదర్శనీయం అని పేర్కొన్నారు. జి.ఎం ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో వర్షాలు కురుస్తున్న సమయంలో మొక్కలు నాటే మహాయజ్ఞం నిర్వహించడం శుభపరిణామం అన్నారు. సింగరేణి సంస్థ అధ్వర్యంలో కాసిపేట రెండోవ గని పై ఒకే రోజులో రెండు వేల మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. సింగరేణి పరిధిలోని ఖాళీ స్థలాలతో పాటు, పర్యావరణ సమతుల్యత కోసం ఈ ఏడాది 38 హెక్టార్ల హెక్టార్లలో 1,80,000 మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ నిబంధనలకు అనుగుణంగా సింగరేణి పరిధిలోని 19 ఓపెన్ కాస్ట్ గనుల్లో పర్యావరణ పరిరక్షణ చర్యలను పక్కాగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కేవలం ఒక సంస్థకు లేదా ప్రభుత్వానికి మాత్రమే పరిమితం కాదని సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి.ఎల్ ప్రసాద్, ఏ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, కాసిపేట గని మేనేజర్ బారాపాటి రమేష్, ఏజెంట్ ఖదీర్, శాంతి కానీ ఏజెంట్ సంతోష్ కుమార్, ఫిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్, గని సంక్షేమ అధికారి భార్గవ్, ఏరియా ఉన్నత అధికారులు, సిబ్బంది గని ఉద్యోగులు పాల్గొన్నారు.




# భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## పిట్లం ఎస్సై బి ఆంజనేయులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పిట్లం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిట్లం ఎస్సై ఆంజనేయులు తెలిపారు

1.పాడు పడ్డ లేదా పగుళ్ళు ఉన్న ఇళ్లలో ఉండకూడదు. 2.అత్యవసర పరిస్థితులు తప్ప బయటికి వెళ్లకూడదు.

3.కరెంట్ స్థంబాలు, తెగిన వైర్లు దగ్గరికి వెళ్లకూడదు -- ముట్టుకోకూడదు. 4. బోర్ మోటార్స్ వేసినపుడు తగు జాగ్రత్తలు తీసుకోండి.. 5.వాగులు, వంతెనలు, నదులు నడిచే వారు కానీ, వాహన దారులు కానీ దాటకూడదు. 6.వర్షపు నీరు ఎక్కువగా చేరిన ప్రాంతాల్లో నడవకూడదు. 7. చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు బయటకు వెళ్లకుండా చూడాలి. 8.తాగునీటిని మరిగించి మాత్రమే ఉపయోగించాలి. 9.ఏదైనా అత్యవసర పరిస్థితులు ఉంటే అధికారులకు తెలియ పర్చండి. 10. ఈత కోసం, చేపల కోసం వెళ్లి మరియు సరదాగా సెల్ఫీ ల కోసం వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చు కోకండి.

11.ప్రజలు సురక్షిత ప్రదేశాల్లో ఉండి, తగిన జాగ్రత్తలు పాటించాలని పిట్లం ఎస్సై బి ఆంజనేయులు తెలిపారు.

# భారీ వర్షాల వేళ.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పాల్వంచ వాగును పరిశీలించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**


**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



భారీ వర్షాల నేపథ్యంలో మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని పాల్వంచ వాగును జిల్లా ఎస్పీ గురువారం పరిశీలించారు. వాగులో నీటి ప్రవాహం, పరిసర ప్రాంతాల పరిస్థితిని పరిశీలించి, ప్రజల భద్రతకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వరద ప్రవాహాలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లరాదని జిల్లా ఎస్పీ సూచించారు. సెల్ఫీలు, వీడియోలు, రీల్స్ కోసం వరద నీటి వద్దకు వెళ్లి ప్రాణాలను ప్రమాదంలో పెట్టుకోవద్దని హెచ్చరించారు. వాగులు, కాలువలు, లోతట్టు ప్రాంతాలను దాటేందుకు ప్రయత్నించవద్దని, పిల్లలను నీటి ప్రవాహ ప్రాంతాలకు వెళ్లనివ్వకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రమాదకర ప్రాంతాల్లో అవసరమైన బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజల రాకపోకలను నియంత్రించాలని, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా ప్రమాదం గమనించిన వెంటనే 100కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వెంట కామారెడ్డి డిఎస్పీ మధుసూదన్ కామారెడ్డి రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, మాచారెడ్డి ఎస్ఐ కొండా విజయ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సలబత్‌పూర్ చెక్‌పోస్ట్ ఘటనపై ప్రాథమిక విచారణకు ఆదేశాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డిని సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులకు నివేదిక పంపాం, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి. అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ మద్యం, గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు సలబత్‌పూర్ చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేసి గత రెండు దశాబ్దాలుగా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి తెలిపారు. చెక్‌పోస్ట్‌లో ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుళ్లు 24 గంటల పాటు విధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు చేపడుతున్నారని పేర్కొన్నారు. నిన్న సాయంత్రం రాజస్థాన్ నుంచి వచ్చిన ఒక ట్రక్కులో ప్రయాణిస్తున్న యూట్యూబర్ చెక్‌పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడిన సందర్భంగా వివాదం చోటుచేసుకుందని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో వెంటనే ప్రాథమిక విచారణకు ఆదేశించినట్లు చెప్పారు. ప్రాథమిక విచారణలో ఘటనకు సంబంధించి విధుల్లో ఉన్న కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డిని గుర్తించినట్లు తెలిపారు. ఈ అంశంపై శాఖాపరమైన పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోందని, విచారణ నివేదికను కరీంనగర్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి (నోడల్ అధికారి)కి సమర్పించనున్నట్లు పేర్కొన్నారు.

# ఆఫీసర్స్ బి కేర్ ఫుల్.

**అదిక వర్షాలతో అప్రమత్తంగా, అధికారులందరూ అందుబాటులో ఉండాలి**

**అధికారులకు సెలవులు రద్దు, అత్యవసరమైతేనే సెలవులు పెట్టాలి**

**కలెక్టరేట్లో 08468220069 కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**



అదిక వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని, అధికారులందరూ అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి టెలి కాన్ఫరెన్స్ సమావేశం జిల్లా అధికారులతో నిర్వహించారు. మండలాలవారిగా అదిక వర్షాలతో జరిగిన పరిస్థితులను స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో , స్పెషల్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ... అదిక వర్షాల వల్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలందరూ అత్యవసరం ఉంటే తప్ప బయటకు రావాలన్నారు. అధికారులందరూ అందుబాటులో ఉండాలని, అత్యవసరం ఉంటే తప్ప అధికారులు సెలవులు పెట్టొద్దన్నారు. కలెక్టరేట్లో 08468220069 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకూడదనీ, అత్యవసర పరిస్థితులలో ప్రజలను రక్షించేందుకు రోప్స్, డ్రోన్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలనీ సూచించారు. చెరువులు, కల్వర్టులు, కుంటలలో నీరు ప్రవాహం రీచ్ అయ్యే అవకాశం ఉన్న దగ్గర సైన్ బోర్డులు పెట్టి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ హాస్టల్స్ అంగన్వాడి సెంటర్స్, రూఫ్ లీకేజీ ఉన్నట్లయితే ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లలో ప్రజలకు నివాసం ఉండకుండా చర్యలు చేపట్టాలనీ అధికారులను ఆదేశించారు వర్షాలు అధికమై వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తే ప్రజలకు రాకపోకలు ఇబ్బంది కలకుండా
ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి సారించాలన్నారు. జిల్లా పంచాయతీ శాఖ ద్వారా సెక్రటరీలు ఎంపీవో లు సమన్వయంతో శానిటేషన్ పై ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ,నీరు నిల్వ ఉండు ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ ఫాగింగ్ నిర్వహించాలన్నారు. వర్షాలు అధికంగా కురుస్తున్నందు వల్ల విద్యుత్ ప్రమాదాల జరిగే అవకాశం ఉన్నందున తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మెడికల్ ఆఫీసర్స్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా కృషి చేయాలన్నారు.
అంటూ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాము కాటు, అంటువ్యాధుల , సీజనల్ వ్యాధుల మందులు అందుబాటులో ఉండాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్. అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి. జెడ్పీ సి ఈ వో చందర్, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తాసిల్దారులు స్పెషలాఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నీరజ్ దూకుడు

**రోహిత్, యశ్వీర్‌తో కలిసి ఫైనల్‌కు.. జావెలిన్ ఫైనల్‌కు చేరిన నీరజ్ చోప్రా**

**రోహిత్ యాదవ్, యశ్వీర్ సింగ్‌కూ అర్హత**




గ్లాస్గో వేదికగా జరుగుతున్న 2026 కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్‌కు జావెలిన్ త్రో విభాగంలో శుభారంభం లభించింది. ఒలింపిక్ ఛాంపియన్ నీరజ్ చోప్రాతో పాటు రోహిత్ యాదవ్, యశ్వీర్ సింగ్ ముగ్గురూ పురుషుల జావెలిన్ త్రో ఫైనల్‌కు అర్హత సాధించారు. బలమైన గాలుల కారణంగా అథ్లెట్లకు త్రో విసరడం కష్టంగా మారినా, అత్యుత్తమ ప్రదర్శన చేసిన 12 మంది ఫైనల్‌కు చేరుకున్నారు.

శుక్రవారం జరిగే ఫైనల్లో ఈ ముగ్గురు భారత అథ్లెట్లు పతకాల కోసం పోటీ పడనున్నారు. ఈ అర్హత పోటీలో ఆటోమేటిక్ క్వాలిఫికేషన్ దూరమైన 84 మీటర్లను ఏ అథ్లెట్ అందుకోలేకపోయాడు. నీరజ్ చోప్రా తన రెండో ప్రయత్నం లో 79.61 మీటర్లు విసిరి ఐదో స్థానంలో నిలిచి ఫైనల్‌కు చేరాడు. అప్పటికే అర్హత ఖరారవడంతో చివరి ప్రయత్నాన్ని ఉపయోగించుకోలేదు. రోహిత్ యాదవ్ 78.37 మీటర్లు విసిరి తొమ్మిదో స్థానంలో నిలిచాడు. యశ్వీర్ సింగ్ 78.36 మీటర్లుతో పదో స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించాడు. గతేడాది సెప్టెంబర్ నుంచి నీరజ్ చోప్రాను నడుము కింది భాగం గాయం వేధిస్తోంది. ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు ముందు ఈ గాయం కావడంతో అతను ఆశించిన స్థాయిలో రాణించలేక ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. గాయం కారణంగా ఈ ఏడాది సీజన్‌ను కూడా ఆలస్యంగా ప్రారంభించాడు. జూన్‌లో జరిగిన దోహా డైమండ్ లీగ్‌లో ఒక్కసారి మాత్రమే బరిలోకి దిగి 85.69 మీటర్లు విసిరి నాలుగో స్థానంలో నిలిచాడు. అర్హత పోటీలో శ్రీలంక అథ్లెట్ రుమేశ్ పతిరాజే 82.84 మీటర్లు విసిరి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ సీజన్‌లో అతని పేరిట ప్రపంచంలోనే అత్యుత్తమ త్రో 92.62 మీటర్లు ఉంది. గ్రెనడాకు చెందిన రెండుసార్ల ప్రపంచ ఛాంపియన్ అండర్సన్ పీటర్స్ 81.29 మీటర్లతో రెండో స్థానంలో నిలిచాడు. దక్షిణాఫ్రికా అథ్లెట్ డౌ స్మిట్ 80.64 మీటర్లతో మూడో స్థానం దక్కించుకున్నాడు. ఇంగ్లండ్‌కు చెందిన బెన్ ఈస్ట్ నాలుగో స్థానంలో నిలవగా, ఆస్ట్రేలియా అథ్లెట్ కామెరాన్ మెక్ఎంటైర్ ఆరో స్థానంలో నిలిచాడు. పాకిస్థాన్‌కు చెందిన అర్షద్ నదీమ్ ఈ సీజన్‌లో తన అత్యుత్తమ ప్రదర్శనగా 78.63 మీటర్లు విసిరి ఏడో స్థానంతో ఫైనల్‌కు చేరాడు. దీంతో శుక్రవారం జరిగే ఫైనల్లో నీరజ్ చోప్రా, అర్షద్ నదీమ్ మధ్య మరో ఆసక్తికర పోరు చూసే అవకాశం ఏర్పడింది.

# టెస్టు సారథిగా మళ్లీ జో రూట్

**హెడ్ కోచ్‌గా స్టీఫెన్ ఫ్లెమింగ్**




ఇంగ్లండ్ టెస్టు క్రికెట్‌లో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి. స్టార్ బ్యాటర్ జో రూట్ రెండోసారి టెస్టు జట్టు కెప్టెన్‌గా నియమితులయ్యాడు. అదే సమయంలో న్యూజిలాండ్ మాజీ కెప్టెన్, ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన కోచ్‌లలో ఒకరైన స్టీఫెన్ ఫ్లెమింగ్‌ను టెస్టు జట్టు హెడ్ కోచ్‌గా ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) ఎంపిక చేసింది. ఈ మేరకు నేడు అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇటీవల మాజీ కెప్టెన్ బెన్ స్టోక్స్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడం, టెస్టు హెడ్ కోచ్ పదవి నుంచి బ్రెండన్ మెకల్లమ్‌ను తొలగించడంతో ఈ కీలక నియామకాలు జరిగాయి. గతంలో 2017 నుంచి 2022 వరకు రూట్ 64 జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. ఈ సందర్భంగా రూట్ మాట్లాడుతూ.. "మళ్లీ ఇంగ్లండ్ టెస్టు జట్టుకు కెప్టెన్‌గా ఎంపికవడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఇది కష్టమైన బాధ్యత అయినా, ఎంతో సంతృప్తినిస్తుంది. తర్వాతి తరం ఆటగాళ్లను ముందుకు నడిపించడానికి ఉత్సాహంగా ఉన్నాను" అని తెలిపాడు. ఫ్లెమింగ్‌ను ఆటపై అపారమైన పరిజ్ఞానం ఉన్న అద్భుతమైన నాయకుడిగా అభివర్ణించాడు. మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్‌కు ఐదు ఐపీఎల్ టైటిళ్లు అందించిన స్టీఫెన్ ఫ్లెమింగ్ నియామకాన్ని ఈసీబీ మేనేజింగ్ డైరెక్టర్ రాబ్ కీ సమర్థించాడు. ఫ్లెమింగ్ ప్రపంచ క్రికెట్‌లో అత్యంత గౌరవనీయమైన కోచ్‌లలో ఒకరని, జట్టులోని ప్రతిభను ప్రపంచ స్థాయి ప్రదర్శనగా

# రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు.**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు.
వర్షాలు, వరదలపై సీఎస్ సంజయ్ జాజు, రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పలు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలు జిల్లాల్లో అతి భారీ నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయని, ఈ వర్షాలు వరదలపై ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులంతా వారి వారి కేంద్ర కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్ లు 24 గంటలు పని చేయాలని అన్నారు. జిల్లాల వారిగా కురిసిన వర్షాలు, డ్యాం లలో చేరిన నీరు, దెబ్బతిన్న, రోడ్లు వంతెనలు, చేపట్టిన సహాయ చర్యల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగినట్లు సమాచారం అందితే తక్షణమే స్పందించాలని వివరించారు. గ్రామీణ స్థాయిలో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అధికారులు టామ్ టామ్ చేయాలన్నారు. పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలని, వైద్యారోగ్య శాఖా అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంతాలు, చెరువులు, కుంటలు, నదుల పరిసర ప్రాంతాలలోనికి పశుకాపరులు, మత్స్యకారులు, ఇతరులు ఎవరు వెళ్లకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిపి సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, .భారీ వర్షాలు వరదల వల్ల ప్రజలు ఎవరికి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేస్తుందని వివరించారు. పోలీసు శాఖ తరపున అవసరమైన సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్లోని సమావేశం మందిరం నుంచి ఈ వీసీలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్. మాట్లాడుతూ.. ఆస్తి, నష్టం ప్రాణ నష్టం జరగకుండా చూడాలని , గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో వర్షం నీరు నిలవకుండా చూడాలని , విద్యుత్ స్తంభాలు తాకవద్దని , పశువులను సురక్ష ప్రాంతాల్లో ఉంచాలని, పురాతన భవనాలలో నివసిస్తున్న వారెవరైనా ఉంటే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి, ట్రైనింగ్ కలెక్టర్ రవి తేజ. సీఈవో చందర్, డి ఆర్ ఓ పాండు. డిపిఓ మురళి,జిల్లా అధికారులు,
ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణం బ్రిడ్జి పేటలో ఓ వ్యక్తి ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మద్యానికి బానిసైన చాపల ప్రశాంత్ బాబు(50) అనారోగ్యం పాలయ్యారు. అయితే కుటుంబ సభ్యులు వారిస్తున్నా మద్యం సేవించడం మానలేదు. దీంతో అతని భార్య నిర్మల నెలరోజుల క్రితం అతని తో తగవుపడి తన కుమారుడిని తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. ఇంట్లో ఎవరూ లేకపోవడం తో మనస్థాపానికి గురైన ప్రశాంత్ బాబు తన ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని మృతి చెందారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పట్టణ సీఐ పి. విశ్వం మృతదేహాన్ని పోస్టుమార్టం కు తరలించి, కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు

# మంత్రాలయంలో ఇంపౌండింగ్ రిజర్వాయర్ కు భూమి పూజ చేసిన శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు...

**మంత్రాలయం జూలై 30 నీలగిరి వార్త**






మంత్రాలయం మండల కేంద్రంలో తాగునీటి కోసం ఇంపౌండింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి గురువారం రోజున శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు పూజ కార్యక్రమం నిర్వహించారు. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (HAL) CSR చొరవ ద్వారా అమలు చేయనున్న 50–కోట్ల ప్రాజెక్ట్, భక్తులకు మరియు స్థానిక నివాసితులకు నమ్మకమైన నీటి నిల్వ మరియు సరఫరాను నిర్ధారించడం ద్వారా మంత్రాలయం యొక్క తాగునీటి అవసరాలకు స్థిరమైన మరియు దీర్ఘకాలిక పరిష్కారాన్ని అందిస్తుందనీ వారు పేర్కొన్నారు. ఈ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌కు ఉదారంగా మద్దతు ఇచ్చినందుకు హాల్ కంపెనీ వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం విచ్చేసినటువంటి అధికారులు, గ్రామ ప్రజలు,భక్తులను శ్రీ మఠం పీఠాధిపతులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఏఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కే.రవి, హెచ్ఏఎల్ అధికారులు, శ్రీ మఠం అధికారులు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాపై యువత అప్రమత్తంగా ఉండాలి

**మిషన్ శక్తి పథకం కింద ఆర్‌కే డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం -- జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఐ. ప్రసన్న..**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న జిల్లా మహిళా సాధికారత కేంద్రం, సఖి కేంద్రం సంయుక్తంగా మిషన్ శక్తి పథకంలో భాగంగా గురువారం కామారెడ్డి పట్టణంలోని ఆర్‌కే డిగ్రీ కళాశాలలో మానవ అక్రమ రవాణా అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఐ.ప్రసన్న మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ రవాణా ఎలా జరుగుతుంది, దానికి దారితీసే ప్రధాన కారణాలు ఏమిటి, యువత ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు విశదీకరించారు. ఒకవేళ ఎక్కడైనా అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. వ్యసనాల పట్ల అప్రమత్తత: మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం మరియు సెల్‌ఫోన్ వ్యసనం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉజ్వల భవిష్యత్తుకు మార్గనిర్దేశం: విద్యార్థులు తమ జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. చట్టాలపై అవగాహన: జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ తరఫున పాల్గొన్న న్యాయవాది కె. సిద్ధిరాములు విద్యార్థులకు న్యాయపరమైన హక్కులు, మౌలిక హక్కులు, మరియు మహిళలు–పిల్లల రక్షణకు సంబంధించిన చట్టాల గురించి వివరించారు. కళాజాత ప్రదర్శనలు: అనంతరం కళాజాత బృందం ప్రదర్శించిన పాటలు మరియు నాటికలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మానవ అక్రమ రవాణా నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళల భద్రత వంటి అంశాలపై ఈ ప్రదర్శనలు ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కే డిగ్రీ కళాశాల సీఈవో జైపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్, అమృత దత్తహరి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారులపై ప్రమాదకర ప్రాంతాల నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేయాలి.

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



జాతీయ రహదారులపై తరచూ ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్‌స్పాట్ల (ప్రమాదకర ప్రాంతాలు) గుర్తింపు, శాశ్వత పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. ప్రధానంగా తెలంగాణలోని వరంగల్ జిల్లా గుండా వెళ్లే జాతీయ రహదారులపై గుర్తించిన బ్లాక్‌స్పాట్ల వివరాలు, వాటి నిర్మూలనకు చేపట్టిన పనుల పురోగతిపై ఎంపీ కేంద్రాన్ని వివరణ కోరారు.

ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా 2023–2025 కాలానికి సంబంధించిన ఈ–డీఏఆర్ (వ–ణూ=) ప్రమాదాల డేటాను ఆధారంగా తీసుకుని, ఐఐటీ కాన్పూర్ అభివృద్ధి చేసిన కృత్రిమ మేధస్సు (ూ×) ఆధారిత వ్యవస్థ ద్వారా 6,358 బ్లాక్ కారిడార్లను గుర్తించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రాల వారీగా ఈ వివరాలను అనుబంధంగా సభకు సమర్పించినట్లు పేర్కొన్నారు. అలాగే వరంగల్ గుండా వెళ్లే జాతీయ రహదారులపై గుర్తించిన ప్రమాదకర కారిడార్ల జాబితాను కూడా అందించినట్లు వెల్లడించారు. అయితే ప్రమాదకర ప్రాంతాల నిర్మూలనకు ప్రత్యేకంగా నిధులు కేటాయించే విధానం లేదని, జాతీయ రహదారుల అభివృద్ధి, నిర్వహణ పనుల్లో భాగంగానే ఈ పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు.

ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు కేవలం బ్లాక్‌స్పాట్ల గుర్తింపు మాత్రమే కాకుండా వాటి నిర్మూలనకు నిర్దిష్ట కాలపరిమితిలో చర్యలు పూర్తి కావాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్ జిల్లాలోని ప్రమాదకర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్‌లో ఉన్న భద్రతా పనులను వేగవంతం చేయాలని కేంద్రాన్ని కోరారు. ప్రజల ప్రాణరక్షణకు రహదారి భద్రత అత్యంత కీలకమని, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాల్లో శాశ్వత పరిష్కార చర్యలు త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించే లక్ష్యంతో బ్లాక్‌స్పాట్ల నిర్మూలన కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలని, అవసరమైతే అదనపు ప్రాజెక్టులకు కూడా ఆమోదం ఇవ్వాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన

**ముదిగొండ, నీలగిరి వార్త, జూలై 30:**



ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ముదిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారుల భద్రత, వారి హక్కుల పరిరక్షణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉపాధ్యాయులు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా అత్యవసర సమయంలో ఉపయోగపడే 1098 (పిల్లల సహాయ సేవ), 181 (మహిళల సహాయ సేవ), 100 (పోలీసు సహాయం), 112 (అత్యవసర సేవ), 1930 (ఆన్‌లైన్ మోసాల ఫిర్యాదు సేవ) వంటి సహాయ సంఖ్యల గురించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. ఎలాంటి ప్రమాదకర పరిస్థితి ఎదురైనా భయపడకుండా వెంటనే నమ్మకమైన పెద్దలకు తెలియజేయడంతో పాటు అవసరమైన సహాయ సంఖ్యలకు సమాచారం అందించాలని సూచించారు. తెలియని వ్యక్తుల మాటలు నమ్మకూడదని, ఆశ చూపించి లేదా మోసపూరితంగా ఎక్కడికైనా తీసుకెళ్లే ప్రయత్నాలను వెంటనే కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలని విద్యార్థులకు సూచించారు. వ్యక్తిగత వివరాలను అపరిచితులతో పంచుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రతి చిన్నారి తన భద్రత విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలియజేశారు. అనంతరం మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తామని, అనుమానాస్పద సంఘటనలు కనిపిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షకులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం

**దేవరకొండలో ప్రతి వార్డు అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**
**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ నీలగిరి వార్త**



ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, దేవరకొండ పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతున్నామని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ అన్నారు.

దేవరకొండ పట్టణంలోని 1, 2, 3 వార్డుల పరిధిలో ఖిల్లా బజార్, బొడ్రాయి బజారు, పాత పోలీస్ స్టేషన్, మసీదు ముందు నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను అలాగే ముత్యాలమ్మ బజారులో నిర్మిస్తున్న మురికి కాలువల పనులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల నాణ్యతపై అధికారులను అడిగి తెలుసుకుని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్ణీత గడువులోగా అత్యున్నత నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూదేవరకొండ మున్సిపాలిటీ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అప్పగిస్తే పట్టణ అభివృద్ధి మరింత వేగంగా, మరింత సులభంగా జరుగుతుందని ఎన్నికల సమయంలో ప్రజలకు మాట ఇచ్చాం. ప్రతి వార్డులో, ప్రతి కాలనీలో నాణ్యమైన సీసీ రోడ్లు, మురికి కాలువలు, తాగునీటి సదుపాయాలు, ఇతర మౌలిక వసతులను కల్పిస్తామని హామీ ఇచ్చాం. ఈరోజు ఆ మాటలను చేతల్లో చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటోంది. ఇది మాటల ప్రభుత్వం కాదు... పనులతో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్న ప్రభుత్వం అని అన్నారు. ప్రజల అవసరాలే అభివృద్ధి ప్రణాళికలకు ప్రాతిపదికగా తీసుకుని ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని, ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ, ప్రజలకు మెరుగైన జీవన వాతావరణాన్ని కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు. దేవరకొండ పట్టణంలో కూడా అదే దిశగా సీసీ రోడ్లు, మురికి కాలువలు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, ప్రజాధనం ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ–వెంకటేశ్వర్లు నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎం.ఏ. సిరాజ్ ఖాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు వెంకటేష్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు నజీర్ అహ్మద్ మైనంపల్లి సర్పంచ్ కోర్ర రాంసింగ్ కౌన్సిలర్ గుండాల అంజయ్య పొట్ట మురళి మాజీ ఎంపీటీసీ పొన్నెబోయిన సైదులు, అంకురి ప్రసాద్,సంబంధిత శాఖల అధికారులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చందంపేట ఎన్ హెచ్ సి సెంటర్ తనిఖీ సంతృప్తి వ్యక్తం చేసిన అధికారులు

## తల్లిదండ్రుల సమావేశం సంతృప్తి

**చందంపేట దేవరకొండ నీలగిరి వార్త**




చందంపేట మండలం ఎన్ హెచ్ సి సెంటర్ కు సెర్ప్ నుండి టెక్నికల్ టీమ్ మెంబెర్స్ వారు తనిఖీ చేయడం జరిగింది .అలాగే తల్లిదండ్రుల సమావేశం జరగడంతో అధికారులు హాజరయ్యారు. తల్లిదండ్రుల సమావేశం సంతృప్తినిచ్చిందనికూడా హాజారు కావటం జరిగిందని తెలిపారు. రికార్డ్స్ చూసి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. రమేష్ , టీమ్, ప్రొఫెషనల్స్ డాక్టర్ సంధ్య , మంజుల, ఏపిఎం సిసి యాక్టివిస్ట్ సుజాత , సిబిఆర్ వర్కర్, సెంటర్ పిల్లలు, తల్లిదండ్రులు హాజరుకావటం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రుల ఇంటి పన్ను మాఫీ

**సరికొత్త ఆఫర్ ను ప్రకటించిన మైనంపల్లి సర్పంచ్ తన కుమార్తెను సైతం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి**
**ఆదర్శంగా నిలిచిన సర్పంచ్ ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో అనేకమంది విద్యార్థులను చేర్పించిన సర్పంచ్**

**దేవరకొండ నీలగిరి వార్త**



మైనంపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వారి తల్లి తండ్రులు గ్రామ పంచాయతీ కి కట్టవలసిన టాక్స్ ను మాఫీ చేస్తున్నట్లు సర్పంచ్ రాంసింగ్ నాయక్ తెలిపారు. ఈమేరకు గ్రామ సభలో సభ్యులు.మరియు గ్రామస్థుల సమక్షంలో తీర్మానం చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఎమ్మెల్యే బాలునాయక్ సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.



# కొండంత అండగా నిలుస్తున్న మంత్రి, ఎంపీ...

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

: భారీ వర్షాలు కురుస్తున్న ఏమి లెక్కచేయకుండా మంచిర్యాల జిల్లాలోని పలు ప్రాంతాలను గురువారం కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద సందర్శించారు. మందమర్రి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆయిల్ల కనకమ్మ గృహం వర్షాలకు కూలిపోవడంతో మంత్రి వివేక్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లు బాధిత కుటుంబాన్ని నేరుగా కలిసి గోడు విన్నారు. ప్రభుత్వం నుండి బాధిత వృద్ధురాలకి నష్టపరిహారం ఇప్పించాలని తహశీల్దార్ సతీష్ కుమార్ శర్మను ఆదేశించారు. అనంతరం కామాఖ్య అమ్మవారి ఆలయ ప్రాంతాన్ని మంత్రి సందర్శించారు. మండల కేంద్రాల్లోని కామాఖ్య అమ్మవారిని దర్శించేందుకు గత కొద్ది నెలలుగా వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు రావడం కనిపిస్తుంది. అమ్మవారి ఆలయానికి వెళ్ళే మార్గంలో ఉన్న వాగు పై అత్యవసరమైన వంతెన నిర్మాణం అలాగే రోడ్డు లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతుండటం వెనుదిరిగి వెళ్ళిపోవడం జరుగుతుందని ఆలయ పూజారి శ్రీ సతీష్ భావని మంత్రికి విన్నవించారు. స్పందించిన మంత్రి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టి భక్తులకు ఆటంకం లేకుండా చూడాలని ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, తహసీల్దార్ సతీష్ కుమార్ శర్మలను ఆదేశించారు. గోడ కూలిన ప్రమాదంలో గాయపడి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుటుంబ సభ్యులను మంత్రి వివేకానంద, కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ భాస్కర్ లు కలిసి ప్రభుత్వం నుండి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేస్తున్నామని హామీ ఇచ్చారు. గత శనివారం జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఓ యువకుడు కుటుంబ పోషకుడు మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మరో యువకుడు మిర్యాల రాజకుమార్ తీవ్రంగా గాయపడి కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇప్పటికే తలకు రెండు సర్జరీలు జరగగా మరో రెండు సర్జరీలు అవసరం అని వైద్యులు చెప్పారు. ఆర్థిక స్తోమత లేని బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని స్వచ్ఛంద సంస్థ ప్రజల నుంచి విరాళాలు కోరుతున్నారు. విషయం తెలుసుకున్న ఎంపి గడ్డం వంశీకృష్ణ ఇరువై వేల రూపాయలను పంపించి పట్టణ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి, ఇతర సీనియర్ నాయకుల సమక్షంలో అందించారు.

# ఓటు హక్కుకు దూరం కాకూడదన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఓటరికి ఓటు హక్కు భద్రంగా ఉండేలా కాంగ్రెస్ పార్టీ అత్యంత బా ధ్యతా య ుుత ంగా పనిచేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. గురువారందేవరకొండ ఎమ్మెల్యే నివాసంలో సర్ ప్రక్రియపై పరిశీలన మరియు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిపున్న కైలాష్ నేత నల్లగొండ పార్లమెంట్ సర్ కో–ఆర్డినేటర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొని బూత్‌ల వారీగా సర్ ప్రక్రియ పురోగతిపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ, లిదేవరకొండ నియోజకవర్గంలోని మొత్తం 326 బూత్‌ల పరిధిలో అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు జాబితా నుంచి తప్పిపోకుండా అత్యంత వేగంగా, సమర్థవంతంగా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు. ఈ విజయానికి కృషి చేసిన ప్రతి బూత్ లెవల్ ఏజెంట్ బి ఎల్ ఎ, బూత్ లెవల్ అధికారి బి ఎల్ ఓ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, బూత్ కోఆర్డినేటర్లు, మండల అధ్యక్షులకు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరికీ ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. మీరు చేసిన ఈ కృషి కేవలం ఓటరు నమోదు కార్యక్రమం మాత్రమే కాదు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే మహత్తర బాధ్యతను నిర్వర్తించారు. ప్రతి అర్హుడైన ఓటరికి ఓటు హక్కు కల్పించాలనే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేశారు. మీ అంకితభావం వల్ల కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగింది. ప్రజల హక్కులను కాపాడడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందనే విషయాన్ని మీరు నిరూపించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా ప్రజల కోసం మరింత నిబద్ధతతో పనిచేయాలని" ఎమ్మెల్యే పిలుపునిచ్చారుఅలాగే సర్ ప్రక్రియలో ఎక్కడైనా మిగిలిపోయిన అర్హులైన ఓటర్లు ఉంటే వారిని వెంటనే గుర్తించి నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని, ఒక్క ఓటరు కూడా తన రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును కోల్పోకుండా అన్ని స్థాయిల నాయకులు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ, దేవరకొండ నియోజకవర్గంలో సర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నాయకత్వం, పార్టీ శ్రేణుల సమన్వయం ఆదర్శంగా నిలిచిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జామున – మాధవరెడ్డి, నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, పట్టణ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ – వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, దేవరకొండ నియోజకవర్గ సర్ ఇన్‌చార్జిలు, కోఆర్డినేటర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బూత్ ఇన్‌చార్జిలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ లకంటే ముందు కుల వ్యవస్థ ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి :మాతంగి అంబేడ్కర్, సామాజిక విశ్లేషకులు

**మునగాల: ప్రతినిధి నీలగిరివార్త: జూలై 30**



మునగాల:పార్లమెంట్ సాక్షి గా ఢిల్లీ లో జరిగిన జంతరు మంథర్ వద్ద జరిగిన విద్యార్థి, యువజన పోరాటం వలన కేంద్ర ప్రభుత్వమ్ మెడలు వంచి దర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోసం రాజీ లేని పోరాటాలు ఇప్పటితరంలో ఒక మైలురాయి. ఇప్పుడు ఇదే తరహా లో మరో కొత్త ఉద్యమం చేయాలనీ అది ఆర్ ఎచ్ ఎ (రిజర్వేషన్ హాటవో )అని కొత్త నినాదం సోషల్ మీడియాలో ట్రెండ్ గా మారింది ఇది ఎస్సీ, ఎస్టీ,, బీసీ, మైనార్టీ వరగ్గాలకి తీవ్ర అన్యాయం జరుగుతుంది అని మాతంగి అంబెడ్కర్ ఒక ప్రకటన లో తెలిపినారు, రిజర్వేషన్ తీయటానికి ముందు మను ధర్మ శాస్త్రం లో చెప్పిన4 వర్ణాలను బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శుద్ర అనే వర్ణాలను మరియు కులాల లను ముందు తీసివేస్తే మనకి రిజర్వేషన్ తీసే ఆలోచన యువత ముందు ఆలోచన చేయవలసిందిగా కోరుచున్నాము యువత దేశానికి వెన్నెముక గా ఉండి దేశాన్ని విచ్చిన్నం కాకుండా చేయవలిసిన అవసరం ఉన్నది అని వారు అన్నారు రిజర్వేషన్ తీసివేసే ఆలోచన వచ్చినప్పుడు ఈ దేశం లో ఉన్న అన్ని వనరులను సక్రమంగా అందరికి సమానంగా పంచ వల్సిన అవసరం ఉన్నది అని అన్నారు భూమి, సంపద ని అందరికి సమానం గా పంచి పేద, మధ్య, ధనిక వరగ్గలా వారీగా విభజన లేకుండా ఈ దేశంలో చేసిన తరువాత, ఆర్.హెచ్.ఏ. కోసం పోరాటం చేద్దాం అని వారు ప్రభుత్వం నికి, విద్యార్థి, యువజన, ప్రజలందరిని విన్నవించటం జరిగింది అని పత్రిక ప్రకటన లో తెలియజేసినారు.

## దస్తావేజు లేఖర్ల సమ్మెకు వైఎస్సార్సీపీ మద్దత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు సబ్–రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖర్లు చేపట్టిన సమ్మెకు కొవ్వూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విధానాల వల్ల వేలాది మంది దస్తావేజు లేఖర్ల జీవనోపాధికి భంగం కలిగే పరిస్థితి ఏర్పడిందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, వారి ఉపాధికి పూర్తి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. దస్తావేజు లేఖర్ల న్యాయమైన డిమాండ్ల సాధనకు వైఎస్సార్సీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సమ్మె చేస్తున్న లేఖర్లతో కలిసి వారి పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కోడూరు శివరామకృష్ణ వైసీపీ కొవ్వూరు పట్టణ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం జిల్లా యువజన అధ్యక్షులు కంఠమణి రమేష్ మహిళలు నాయకులు కార్యకర్తలు లేఖర్లు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణం బ్రిడ్జి పేటలో ఓ వ్యక్తి ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మద్యానికి బానిసైన చాపల ప్రశాంత్ బాబు(50) అనారోగ్యం పాలయ్యారు. అయితే కుటుంబ సభ్యులు వారిస్తున్నా మద్యం సేవించడం మానలేదు. దీంతో అతని భార్య నిర్మల నెలరోజుల క్రితం అతని తో తగవుపడి తన కుమారుడిని తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. ఇంట్లో ఎవరూ లేకపోవడం తో మనస్థాపానికి గురైన ప్రశాంత్ బాబు తన ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని మృతి చెందారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పట్టణ సీఐ పి. విశ్వం మృతదేహాన్ని పోస్టుమార్టం కు తరలించి, కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు

# కన్న తండ్రి కామాంధుడుగా మారి సొంత కూతురు పైనే అత్యాచారం

**నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు**

**వికారాబాద్ సిఐ రఘు కుమార్**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



కన్న తండ్రి కామాంధుడిగా మారి తన మైనర్ కూతురిపై పలుమార్లు బలవంతంగా అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది హాస్టల్లో ఉంటున్న బాలిక కడుపు నొప్పితో బాధపడుతూ టీచర్లకు విషయం చెప్పడంతో ఈ దారుణం బయటపడింది టీచర్ సమాచారం మేరకు పాఠశాల ప్రిన్సిపాల్ బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించగా ఆమెపై లైంగిక దాడి జరిగినట్లు వైద్యులు నిర్ధారించారు అనంతరం ప్రిన్సిపల్ ఈ విషయాన్ని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సిడబ్ల్యుసి కి తెలియజేయగా బాలికను భరోసా కేంద్రానికి తరలించారు బాలికను విచారించగా కీలక విషయాలు వచ్చాయని నిందితుడు మొబైల్ ఫోన్లో అశ్లీల చిత్రాలు చూపిస్తూ పలుమార్లు లాంగిక దాడికి పాడిపడినట్లు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు జగన్నాథ్ 42 నారాయణ కీడుకు చెందిన వాడు సుమారు 20 సంవత్సరాల్లో క్రితం వికారాబాద్ కొచ్చి ఆటో డ్రైవర్గా జీవనం సాగిస్తున్నాడు అతనికి ఇద్దరు భార్యలు ఉన్నారు మొదటి భార్య ఒక కుమారుడు ఒక కుమార్తె కాక రెండో భార్యకు ముగ్గురు కుమార్తెలు ఒక్క కుమారుడు ఉన్నాడు రెండో భార్య మరణించడంతో హాస్టల్లో ఉన్న పిల్లలను ఇంటికి తీసుకువచ్చి న సమయంలో మాయ మాటలు చెప్పి పలుమార్లు బలవంతంగా అత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు ఈనెల 27న బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు బాక్స్ చట్టం కింద క్రైమ్ నెంబర్ 245/ 2026 కేసు నమోదు చేశారు పరార్ లో ఉన్న నిందితుడు గురువారం ఇంటి వద్ద పరిస్థితులు తెలుసుకునేందుకు వచ్చిన సమయంలో అతనిని అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించినట్లు వికారాబాద్ సిఐ రఘుకుమార్ తెలిపారు.

# వార్షిక తనిఖీల్లో భాగంగా మహిళా పోలీస్ స్టేషన్--2ను తనిఖీ చేసిన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రంగంపేట మహిళా పోలీస్ స్టేషన్--2ను వార్షిక తనిఖీల్లో భాగంగా క్రైమ్స్ ఏసీపీ సదయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళలకు సంబంధించిన కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, బాధిత మహిళలకు అందిస్తున్న సేవలు, పెండింగ్ కేసులు, ప్రస్తుత దర్యాప్తులో వున్న కేసులు, నిందితుల అరెస్ట్, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. మహిళల ఫిర్యాదులను అత్యంత సున్నితంగా, గౌరవప్రదంగా స్వీకరించి, వెంటనే చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మహిళలపై జరిగే నేరాలకు సంబంధించిన కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా బాధిత మహిళలకు భరోసా కల్పిస్తూ వారికి అవసరమైన సహాయం అందించాలని, స్టేషన్కు వచ్చే ప్రతి మహిళతో మర్యాదపూర్వకంగా, సహానుభూతితో వ్యవహరించాలని సూచించారు. స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, పరిశుభ్రత, క్రమశిక్షణ పాటించి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలో మహిళా పోలీస్ స్టేషన్--2 ఇన్స్పెక్టర్ సువర్ణతో పాటు , ఎస్.ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యాలయ సమయపాలనను ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా పాటించాలి.

**జీడబ్ల్యూఎంసీ అదనపు కమిషనర్ ఈసంపల్లి జోనా.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో గురువారం అదనపు కమిషనర్ ఈసంపల్లి జోనా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలను సందర్శించి సిబ్బంది హాజరు నమోదులు, కార్యాలయ రికార్డులను పరిశీలిం చారు. అధికారులు, ఉద్యోగులు కార్యాలయ సమయపాలన తప్పనిసరిగా పాటిస్తూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే వినతులను సకాలంలో పరిష్కరించి, పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పూర్తి చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అదనపు కమిషనర్ ఆదేశించారు. ఆదనవు కమిషనర్ వెంట పర్యవేక్షకులు సంతోష్ తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2026--27 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాల పోస్టర్ను వరంగల్ ప్రాంతీయ కేంద్రంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ సంచాలకులు ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ బి.ఏ., బి.కాం., బి.ఎస్సి డిగ్రీ కోర్సుల ప్రవేశాలు ప్రారంభమైనట్లు తెలిపారు.
ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్మీడియట్, 10౦2 అర్హత కలిగిన విద్యార్థులతో పాటు రెండేళ్ల పాలిటెక్నిక్, ఐటీఐ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు కూడా ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు. ప్రవేశాల కోసం ఆధార్ కార్డు, ఎస్-ఎస్సీ, ఇంటర్మీడియట్ మార్కుల జాబితా, కుల ధ్రువీకరణ పత్రం (అవసరమైన వారికి), పాస్పోర్ట్ సైజు ఫొటోలతో సమీప ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రవేశాలకు ఆగస్టు 7 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. అభ్యర్థులు ఝఝ.ఎతీఖశీబశీఅశ్రీఱఅవ.ఱఅ వెబ్సైట్లో ప్రవేశ నమోదు పూర్తి చేసి, తాము ఎంపిక చేసుకున్న అధ్యయన కేంద్రంలో సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించాలని కోరారు. మరిన్ని వివరాల కోసం టోల్ఫ్రీ నంబర్ 1800-599-0101 లేదా 040-23680333, 040-23680444, 040-23680555 ఫోన్ నంబర్లను సంప్రదించాలని ప్రొఫెసర్ సుంకరి జ్యోతి విజ్ఞప్తి చేశారు.

# ఓటరు నమోదు ప్రక్రియపై విస్తృత పర్యవేక్షణ

**అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి: నాయకుల పిలుపు**

ముదిగొండ, నీలగిరి వార్త,జూలై 30.



ముదిగొండ మండలంలోని మల్లారం, వల్లభి గ్రామాల్లో జరుగుతున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని గురువారం విస్తృతంగా పరిశీలించారు. 47, 48, 49, 50, 51, 52 పోలింగ్ కేంద్రాల పరిధిలో కొనసాగుతున్న నమోదు ప్రక్రియను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపూడి బుచ్చి రామయ్య, మండల ఎన్నికల నమోదు అధికారి భూక్యా ధర్మ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పసుపులేటి దేవేంద్రం, బి బ్లాక్ అధ్యక్షుడు కందిమల్ల వీరబాబు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటరు నమోదు పనుల పురోగతిని తెలుసుకున్నారు. అర్హత కలిగిన ప్రతి వ్యక్తి పేరు తప్పకుండా ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్ణీత గడువులోగా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ పారదర్శకంగా నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించిన విలువైన హక్కు అని, పద్దెనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే చిరునామా మార్పు, పేరు సవరణ, ఇతర వివరాల సవరణ అవసరమైతే వాటిని కూడా వెంటనే నమోదు చేయించుకోవాలని సూచించారు. మండల వ్యాప్తంగా ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలురి భాస్కరరావు, గ్రామ సర్పంచ్ బిక్షాల బిక్షం, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిమ్మసత్తి ఎల్లయ్య, మండల మైనార్టీ విభాగం అధ్యక్షుడు గూడె సాహెబ్, నాలుగో మండల విభాగం బాధ్యుడు పిల్లుట్ల రాఘవ, మండల సామాజిక
మాధ్యమాల బాధ్యుడు సంగీతరావు, గ్రామస్థాయి ఓటరు ప్రతినిధులు, పోలింగ్ కేంద్రాల సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 25 ఏళ్ల అవసరాలకు తగ్గట్టుగా చండూరు అభివృద్ధి

**చండూరు, పుల్లెంలలో ఎమ్మెల్యే రాజ్గోపాల్రెడ్డి విస్తృత పర్యటన**

**మున్సిపల్ కార్యాలయానికి కొత్త స్థలం.. పేదలకు ఇండ్ల స్థలాలు.. గ్రామాల మౌలిక వసతులపై ఫోకస్...**

చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, జులై 30:



రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్న చండూరు మున్సిపాలిటీని రాబోయే 25 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్గోపాల్రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం చండూరు మున్సిపాలిటీతో పాటు చండూరు మండలం పుల్లెంల గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ఆయన ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారాలకు హామీ ఇచ్చారు. చండూరులో జంగాల కాలనీలో కాలనీవాసులతో సమావేశమై తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీలో 10 కొత్త గ్రౌండ్ లెవల్ నీటి ట్యాంకులు నిర్మించడంతో పాటు నిరుపయోగంగా ఉన్న మరో 10 ట్యాంకులను వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి పాత భవనాన్ని తొలగించి ఆధునిక సౌకర్యాలతో కొత్త భవనం నిర్మించాలని సూచించారు. యునాని విభాగాన్ని సందర్శించిన ఎమ్మెల్యే యునాని మందులపై వివరాలు తెలుసుకుని స్వయంగా మందులు తీసుకున్నారు. ప్రజల్లో యునాని వైద్యంపై అవగాహన పెంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రస్తుతం నిర్మిస్తున్న కొత్త మున్సిపల్ కార్యాలయానికి సరైన రహదారి లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డు లేదా దేవాదాయ శాఖ భూమిలో ఒక ఎకరం స్థలం కేటాయించి ఆధునిక హంగులతో కొత్త మున్సిపల్ కార్యాలయం నిర్మించాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర మున్సిపల్ శాఖ కమిషనర్తో ఫోన్లో మాట్లాడి పరిపాలన అనుమతుల అంశాన్ని చర్చించారు. ప్రతి వార్డులో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించేలా ప్రభుత్వ ఖాళీ భూములను గుర్తించి నివేదిక ఇవ్వాలని ఎమ్మార్వోను ఆదేశించారు.

?అనంతరం పుల్లెంల గ్రామంలో మార్నింగ్ వాక్ నిర్వహించి వీధులు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతులను పరిశీలించారు. ఇడికూడ--తెరటుపల్లి రహదారి విస్తరణ పనులను పరిశీలించి ప్రభావితమయ్యే ఇళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ, ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రం, గ్రామపంచాయతీ భవనం, కమ్యూనిటీ హాల్ను పరిశీలించి పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాన్ని అనుసంధానించే రహదారుల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.

?గ్రామంలోని గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలను కలిసి వారి పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే, ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారు సాంకేతిక కారణాలతో నష్టపోకుండా ప్రత్యేక జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. పుల్లెంల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే, కొత్త పాఠశాల భవనం, ఆటస్థలం నిర్మాణానికి అవసరమైన భూమి కేటాయించాలని దేవాదాయ శాఖ కమిషనర్తో ఫోన్లో మాట్లాడారు. ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ భవనాలు, విద్యాసంస్థల నిర్మాణానికి దేవాదాయ శాఖ భూములను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామాలు, పట్టణాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తే నిధులు తీసుకురావడం తన బాధ్యత అని ఎమ్మెల్యే రాజ్గోపాల్రెడ్డి అధికారులకు, ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాస్, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల విద్యార్థి ఎంపిక.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకుడు ఆర్. విఘ్నేష్ రాష్ట్ర స్థాయి 'నషా ముక్త యువ -- వికసిత్ భారత్ 2026' కార్యక్రమానికి ఎంపికయ్యారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్--హనుమకొండ నిర్వహించిన జిల్లా స్థాయి 'నషా ముక్త యువ -- వికసిత్ భారత్ 2026' కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన ఆయన రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి తెలిపారు. త్వరలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి విద్యార్థిని అభినందించి, రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు.
వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్.ఎం. రెహమాన్, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారులు డా. ఎస్. శ్రీదేవి, డా. ఎన్. చందర్, డా. ఎ. రమేష్, ఎ. శ్రీలత విద్యార్థిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం హైదరాబాద్లోని యశోద ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల గుండెపోటుతో అస్వస్థతకు గురైన పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రస్తుతం యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితిని కడియం శ్రీహరి అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకుని, మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి స్వప్నతో పాటు కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ధైర్యంగా ఉండాలని సూచించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# మధ్యప్రదేశ్ క్యాడర్ సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ పరికిపండ్ల నరహరిని.

**న్యూఢిల్లీ కర్తవ్య భవన్లో మర్యాదపూర్వకంగా కలిసిన బేతి అశోక్ బాబు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ వాసులకు సుపరిచితులు, ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మధ్యప్రదేశ్ క్యాడర్కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రస్తుతం భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ పరిధిలోని డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్ రిసోర్సెస్లో జాయింట్ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్న పరికిపండ్ల నరహరిని న్యూఢిల్లీలోని కర్తవ్య భవన్లో పద్మశాలి యువజన సంఘం వరంగల్ అధ్యక్షులు బేతి అశోక్ బాబు, 19వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ మంతెన అమరేష్ మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించినారు
పద్మశాలి ముద్దుబిడ్డగా పేరుగాంచిన పరికిపండ్ల నరహరి "హమారి లక్ష్మి లాడ్లీ యోజన" (బేటీ బచావో -- బేటీ పడావో భావనకు అనుగుణంగా రూపొందిన పథకం) రూపకర్తగా గుర్తింపు పొందారు. పుట్టిన గడ్డకు సేవ చేయాలనే సంకల్పంతో స్థాపించిన ఆలయ ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో విశేష సేవలు అందిస్తున్నారు. వికలాంగులకు ఉచితంగా కృత్రిమ కాళ్లు అందించడం, ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, కోవిడ్ సమయంలో ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు అందించడం వంటి అనేక సేవా కార్యక్రమాల ద్వారా వేలాది మందికి అండగా నిలిచారు.
ఈ సందర్భంగా వరంగల్ జిల్లాలో రాబోయే రోజుల్లో చేపట్టనున్న పలు సేవా కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే, వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా యువ నాయకులు ముందుకు వచ్చి ప్రజా సేవలో పాల్గొనాలని, నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పరికిపండ్ల నరహరి సూచించారు.

# మగ్గంపై పని చేస్తుండగానే... గుండెపోటుతో చేనేత కార్మికుడు మృతి

**నిరుపేద కుటుంబంలో విషాదం ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థుల విజ్ఞప్తి**

గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి జూలై 30:



కుటుంబ పోషణ కోసం చేనేత వృత్తినే నమ్ముకున్న ఓ నిరుపేద కార్మికుడు మగ్గంపై పని చేస్తుండగానే గుండెపోటుతో మృతి చెందిన ఘటన నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పిల్లలమర్రి స్వామి( 56) రోజువారీ మాదిరిగానే మగ్గంపై వస్త్రం నేస్తుండగా ఒక్కసారిగా అస్వస్థతకు గురై కుప్పకూలాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే ఆయన మృతి చెందినట్లు తెలిసింది. స్వామి మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయనకు భార్య, పిల్లలు ఉన్నారు. కుటుంబానికి ఆయనే ఏకైక ఆధారం కావడంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది. విషయం తెలుసుకున్న గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిరుపేద చేనేత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు. స్వామి మృతి గ్రామంలో విషాదఛాయలు అలుముకునేలా చేసింది.

# ఆర్కతల గ్రామంలో బూత్ నంబర్ 19 లో ఎస్ ఆర్ ఐ 100% పూర్తి

నవాబు పెట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ నవాబుపేట మండలం ఆర్కతల గ్రామంలో సామర్థవంతంగా కొనసాగుతోంది. ఈ ప్రక్రియలో భాగంగా గురువారం 19వ పోలింగ్ బూత్ ఏజెంట్ మరియు యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు తలారిశేఖర్ పరిశీలన చేశారు. 19 బూత్ 100% పూర్తి అయ్యింది అదే విధంగా గ్రామంలో గల 18,19 పోలింగ్ బూత్ లో ఇప్పటివరకు ాx= ప్రక్రియ ఎంత శాతం పూర్తయిందని, ఇంకా ఎంత మిగిలి ఉందని బీఎల్ఓలను, బిఎల్ఏలను అడిగి తెలుసుకున్నారు.19వ పోలింగ్ కేంద్రంలో 589 ఓట్లు ఉన్నాయని దానిలో ముగ్గురు చనిపోయారు. 19 మంది ఒక్క చోటునుండి మరొక చోటుకు ఓటును మార్చుకున్నారని,మరో 19 మందికి రెండు ఓట్లు ఉన్నాయని,12 గ్రామంలో లేని వారని బీఎల్ఓ చెప్పారని అన్నారు. గ్రామం మొత్తం ఇప్పటి వరకు సుమారు 90 శాతం పూర్తి అయిందని మిగిలినది కూడా తొందరగా పూర్తి అయ్యేలా చూడాలని బీఎల్ఓలకు అయన చెప్పారు. ఓటర్ ఎవరు తమ ఓటు హక్కు కోల్పోకూడదనేదే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశం అని చెప్పారు. సమాజంలో ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రతి ఒక్కరు ఓటు నమోదు సవరణల ప్రక్రియలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో. గ్రామ కార్యదర్శి స్వప్న, ఫీల్డ్ అసిస్టెంట్ గంజాయి జనార్ధన్, ఉప సర్పంచ్ శివనిల బాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కడిచెర్ల గ్రామంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ 95% పూర్తి. మిగతా ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేస్తాం

గ్రామ సర్పంచ్ గొల్ల శ్రీనివాస్ గ్రామ ఉప సర్పంచ్.బేగరి ప్రభావతి రత్నం.

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం



నవాబుపేట్ మండల కేంద్రంలోని కడిచెర్ల గ్రామంలో బూత్ నంబర్ 1లో 1019 ఓటర్లు ఉండగా అందులో భాగంగా 851. పూర్తయ్యాయని తెలిపారు.రెండు ఆన్లైన్లో చేసుకున్నారు. మిగతా 130. షిఫ్టేడు. డబుల్ మరణించిన వారి సరి చూసి పూర్తి చేయడం జరిగిందన్నారు. ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ 95% పూర్తయిందని గ్రామ సర్పంచ్ గొల్ల శ్రీనివాస్ తెలిపారు. మిగిలిన ఐదు శాతం ప్రక్రియను కూడా వచ్చే రెండు రోజులలో పూర్తి చేసి గ్రామాన్ని 100% ఎస్ఐఆర్ పూర్తి చేసిన గ్రామంగా నిలబెడతామని ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ సహకరించి వివరాలను సరిచూసుకొని అవసరమైన పత్రాలను సమర్పించి ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు ఓటు హక్కును పరిరక్షించుకోవాలంటే ప్రతి అర్హుడూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీశైలం పాల్గొని మిగిలిన అర్హుల వివరాలను సేకరించి నిర్ణీత గడువులో ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో. బి ఎల్ ఓ కే

కందయ్య, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, వార్డు మెంబర్లు, కే సాయిలు, పి బుచ్చయ్య, బి పద్మమ్మ, బి ఆనందం, కే ఆనందం, వై శారద, బి లక్ష్మి, ఆశ వర్కర్ బీ లత, అంగన్వాడి ఆయా కే రాధిక, డీలర్ వి కృష్ణవేణి, మల్కయ్య, ఎం రామకృష్ణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ఉన్న ఎస్సీ కాంప్లెక్స్ ను మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలి

దీనిపై వెంటనే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలి నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం



నవాబ్పేట్ మండల కేంద్రంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సుమారు 40 ఏళ్ల క్రితం నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్వహణ లోపంతో ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. ఒకప్పుడు స్థానిక ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుని ఉపయోగం లేకుండా .ఈ దుకాణాలను నామమాత్రపు అద్దెకు ఇచ్చి ప్రోత్సహించాలని అధికారులు సంకల్పించారు.అయితే కొన్ని ఏళ్లుగా నిర్వహణ లేకపోవడం వల్ల భవనం క్రమంగా శిథిలావస్థకు చేరింది,దీనిని కనీసం ఎలా ఉందని సంబంధిత అధికారులు పరిశీలన పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానిక మండల ప్రజలు విమర్శలు చేస్తున్నారు.సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన నిధులు కేటాయించి మరమ్మతులు చేపట్టి షాపింగ్ కాంప్లెక్స్ను తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు. దీంతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రభుత్వ ఆస్తి కూడా పరిరక్షించబడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదయ్యే విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి






గురువారం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో 10,17,671 ఓటర్లకు గాను ఇప్పటివరకు 7,96,005 డిజిటలైజేషన్ చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 83 శాతం ఓటర్ల డిజిటలైజేషన్ చేపట్టడం జరిగిందని ఇందులో భాగంగా 1,13,092 ఏ.ఎస్.డి ఓటర్లుగా గుర్తించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 3వ తేదీలోపు ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిచేయాలని భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 100 శాతం డిజిటలైజేషన్ చేసే విధంగా అధికారులు పనిచేస్తున్నారని ఆయన అన్నారు. గ్రామ పంచాయతీల్లో, మున్సిపల్ వార్డులలో ఏ.ఎస్.డి (ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్, డూప్లికేట్) జాబితాలను ప్రదర్శించడం జరిగిందని దీనిపై రాజకీయ పార్టీ ప్రతినిధులు, బూతు స్థాయి ఏజెంట్లు ప్రత్యేక దృష్టి సారించి మార్పులు, చేర్పులకు సహకరించాలని కలెక్టర్ కోరారు. జాబితాలో ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. 1200 ఓటర్లు ఉంటే అదనంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓట్లు ఉండే విధంగా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఓటు అనేది చాలా ముఖ్యమని రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎస్ఐఆర్ లో అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి, డిఆర్ఓ స్వర్ణలత, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నెమత్ అలీ, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ విజయసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూరిగుడిసెలు లేని తెలంగాణయే లక్ష్యం





అన్నపురెడ్డిపల్లిలో రూ.2.77 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాల్లో పాల్గొన్న మంత్రి సీతారామ నిర్వాసితుల సమస్యలు వారంలోగా తేల్చాలని అధికారులకు స్పష్టమైన ఆదేశం

అన్నపురెడ్డిపల్లి,జులై 30,నిలగిరి వార్త న్యూస్

ప్రజా సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, తెలంగాణలో పూరిగుడిసెలు లేని పేదరికరహిత సమాజాన్ని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన సంకల్పమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు.ఎమ్మెల్యే జారే ఆదినారాయణ,కలెక్టర్ అంకిత్‌లతో కలిసి రూ.2.77 కోట్లకు పైగా అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.

**మౌలిక వసతుల కల్పనకు రూ.2.77 కోట్లు**

గ్రామీణ ప్రాంతాల సమగ్ర వికాసానికి, మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యమిస్తోందని మంత్రి పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా గుంపెన గ్రామంలో రూ.45 లక్షలతో 9 అంతర్గత సీసీ రోడ్ల పనులకు, నరసాపురంలో ఉపాధి హామీ నిధులు రూ.117.30 లక్షలతో సీసీ రోడ్లు మరియు కల్వర్టుల నిర్మాణానికి భూమిపూజ చేశారు. భీమునిగూడెంలో రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఆయన, కోండాయిగూడెం డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో రూ.20 లక్షలతో, పెద్దిరెడ్డిగూడెంలో రూ.75.50 లక్షలతో చేపట్టే రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంట గృహప్రవేశాల కోలాహలం,

అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ మహోత్సవాల్లో మంత్రి స్వయంగా పాల్గొన్నారు. పెద్దిరెడ్డిగూడెంలో అగ్గి రాజమ్మ, గుంపెనలో మాయారా వసంత, భీమునిగూడెంలో వాడే సుజాత, నరసాపురంలో తిరుమలదేవి అనిత, చీపుడు జ్యోతి, ఊటుపల్లిలో మొల్లచవుకు కవిత, రంగాపురంలో వేముల కృష్ణయ్య, పెనుగొండ కోటమ్మల

నూతన గృహాల్లో అడుగుపెట్టి వారికి శుభాకాంక్షలు అందజేశారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతాయని, అభివృద్ధి పనుల్లో

నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వారంలోగా సీతారామ నిర్వాసితుల సమస్యల పరిష్కారం ప్రాజెక్టు భూనిర్వాసితుల సమస్యలపై స్పందించిన మంత్రి పొంగులేటి, సీతారామ ప్రాజెక్టు బాధితుల సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి వారం రోజుల్లోగా పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీవో మధు,హౌసింగ్ పీడీ, జిల్లా పంచాయతీ అధికారి అనూష, తాసిల్దార్, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.....

# బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన ఆపరేషన్ ముస్కాన్-12 బృందం..

కూకట్ పల్లి నీలగిరి వార్త ..



కెపి హెచ్ పి డివిజన్ ఆపరేషన్ ముస్కాన్-12 కార్యక్రమంలో భాగంగా మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బిక్షాటన చేస్తూ కనిపించిన బాలుడును అధికారులు గుర్తించి అదుపులోకి తీసుకుని వారి తల్లిదండ్రులను గుర్తించి వారికి అప్పగించారు.

తేదీ 28/07/2026 నాడు మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలుడు అనుమానాస్పద తిరుగుతుండగా పోలీసులు, మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో బాలుడిని రక్షించి, రంగారెడ్డి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధికారులకు సమాచారం అందించారు. అనంతరం ఆపరేషన్ ముస్కాన్-12 బృందం చిన్నారులతో మాట్లాడి, ఎలాంటి ఆచూకీ తెలియజేయకపోవడంతో గవర్నమెంట్ బాలుర వసతి గృహంలో ఆశ్రమం కల్పించాం, ఆ తర్వాత వివిధ పోలీస్ స్టేషన్ కి బాలుని సమాచారం గురించి ఆరా తీయగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో బాలుడు మిస్సింగ్ కంప్లైంట్ రాగా 26/07/2026. ఇట్టి విషయాన్ని పరిశీలించగా తప్పిపోయిన అబ్బాయి కంప్లైంట్ బిక్షాటన చేసిన అబ్బాయిగా గుర్తించిన కేపిహెచ్ బి ఆపరేషన్ ముస్కాన్-12 వారి కుటుంబ వివరాలను సేకరించి తల్లిదండ్రులను గుర్తించింది.

చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేసి, బాలల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బాలురను వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ అనంతరం సురక్షితంగా అప్పగించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు ఆపరేషన్ ముస్కాన్-12 బృందానికి, అల్లాపూర్ ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మియాపూర్ కృష్ణయ్య, జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులు శ్రవణ్ కుమార్, దేవేంద్ర చారి, ఏ హెచ్ టు యు పీసీ షారూఖ్, విజయ్ భాస్కర్ రెడ్డి, మోతిలాల్, అనిల్ కుమార్, జహీదా, ఆపరేషన్ ముస్కాన్-12 బృంద సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎం ఆర్ కె చౌదరి దివ్య దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు ..

పాల్గొన్న ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, సభ్యులు..

మియాపూర్ నీలగిరి వార్త ..

మియాపూర్ ప్రగతి ఎంక్లేవ్ లో నివాసం ఉంటున్న ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ఎం ఆర్ కె చౌదరి శ్రీమతి దివ్య పెళ్లిరోజు సందర్భంగా ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, టీం సభ్యులు వారి నివాసం లోమర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు మరియు స్థానిక నాయకులు భాష, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ప్రసాద్, దోప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, వరుణ్, తులసి, బాలు, మూర్తి, పాల్గొన్నారు. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కేక్ కట్ చేయించి సాంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించడం జరిగింది.

# పట్నం మహేందర్ రెడ్డి ని పరామర్శించిన మాజీ గ్రంథాలయం చైర్మన్ నాగేందర్ గౌడ్,

దేశ మొల్ల ఆంజనేయులు నవాబుపేట మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అంత మొల్ల దయాకర్ రెడ్డి

నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం



తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ ఎం ఎల్ సి పట్నం మహేందర్ రెడ్డి, ని నవాబుపేట బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంత మొల్ల దయాకర్ రెడ్డి, మండల నాయకులు పరామర్శించారు మాతృమూర్తి పట్నం రుక్కమ్మ మృతి చెందడంతో గురువారం షాబాద్‌లోని వారి ఇంటికి వెళ్లి ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ యొక్క కార్యక్రమం ,నవాబుపేట మండల నాయకులు,వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం చారి,సీనియర్ నాయకులు మాణిక్యం రెడ్డి,ప్రచార కార్యదర్శి వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి. రవీందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# కొందుర్గు పర్యటనలో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్ జులై 30

ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదానికి గురైన కొందుర్గు మండల రేగడి చిల్కమరి గ్రామానికి చెందిన రాంచెంద్రి శ్రీరామ్,బాలయ్య,రాములు మల్లేష్,మరియు పర్వాతపూర్ గ్రామానికి చెందిన విద్యాసాగర్ తదితర బీఆర్ఎస్ కార్యకర్తలను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్,కొందుర్గు మండల సర్పంచులు,మాజీ సర్పంచులు,బీఆర్ఎస్ నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగలేటిని కలిసిన అన్నపురెడ్డిపల్లి గ్రామ పాలకవర్గం

అన్నపురెడ్డిపల్లికి అదనంగా 300 వందల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగలరని మంత్రి పొంగలేటి కి వినతిపత్రం



అన్నపురెడ్డిపల్లి, జులై 30,నిలగిరి వార్త న్యూస్:-

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అన్నపురెడ్డిపల్లి గ్రామానికి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద అదనంగా 300 ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార ఌ ప్రజాసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి గ్రామ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నపురెడ్డిపల్లి గ్రామంలో సుమారు 10 వేల మంది జనాభా నివసిస్తున్నారని,వీరిలో అధిక శాతం మంది షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) మరియు ఇతర బలహీన వర్గాలకు చెందిన వారేనని తెలిపారు. గ్రామంలో అనేక నిరుపేద కుటుంబాలకు సొంత పక్కా ఇళ్లు లేక కచ్చా ఇళ్లలో నివసిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అందువల్ల అన్నపురెడ్డిపల్లి గ్రామానికి అదనంగా 300 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి అర్హులైన నిరుపేదలకు అందించాలని మంత్రి ని కోరారు,

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లకావత్ లక్ష్మి, ఉప సర్పంచ్ మారగాని అశోక్, చల్లా రమేష్, సుగ్గల నరసింహారావు మరియు పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు....

# చిరంజీవి పుట్టినరోజుకు విశ్వంభర భారీ అప్‌డేట్!

**మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అభిమానులు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించారు. ఆగస్టు 22న జరగనున్న చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన నటిస్తున్న ప్రతిష్టాత్మక సోషియో--ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' నుంచి కీలక ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.**

దర్శకుడు మల్లిడి వశిష్ట తెరకెక్కిస్తున్న ఈ భారీ చిత్రానికి విజువల్ ఎఫెక్ట్స్ పనులు ఎక్కువగా ఉండటంతో విడుదల ఆలస్యమైంది. ప్రస్తుతం చిత్రీకరణ అనంతర పనులు తుదిదశకు చేరుకున్నట్లు సమాచారం. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఈ చిత్రాన్ని దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని చిత్రబృందం ప్రణాళిక రూపొందించినట్లు సినీ వర్గాల సమాచారం. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటనను ఆగస్టు 22న




చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అయితే 'విశ్వంభర' విడుదలకు ఒక రోజు ముందే సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న 'జైలర్--2' విడుదలయ్యే అవకాశాలు ఉన్నట్లు కూడా వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో దసరా సందర్భంగా రెండు భారీ చిత్రాలు ఒకేసారి బరిలోకి దిగితే బాక్సాఫీస్ వద్ద ఆసక్తికర పోటీ నెలకొనే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే విడుదల తేదీలు, ప్రచార కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి వివరాలపై చిత్రబృందాల నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



## కథానాయికగా గుర్తింపు దక్కని
# కేథరిన్ థెరిసా

**మోడల్‌గా తన కెరీర్‌ను ప్రారంభించిన కేథరిన్ థెరిసా, ఆ తర్వాత సినీ రంగంలోకి అడుగుపెట్టి తక్కువ సమయంలోనే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఇద్దరమ్మాయిలతో' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఆమె, తొలి చిత్రంలోనే తన అందం, నటనతో మంచి గుర్తింపు సంపాదించింది. సినిమా ఆశించిన విజయాన్ని అందుకోకపోయినా, కేథరిన్‌కు మాత్రం వరుస అవకాశాలు లభించాయి.**

తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లోనూ నటించిన కేథరిన్, పలువురు అగ్ర హీరోల సరసన నటించినప్పటికీ ప్రధాన కథానాయికగా నిలిచే స్థాయి విజయాలు మాత్రం దక్కలేదు. దీంతో కథకు ప్రాధాన్యం ఉన్న పాత్రలతో పాటు ద్వితీయ కథానాయిక పాత్రలను కూడా అంగీకరిస్తూ తన సినీ ప్రయాణాన్ని కొనసాగించింది. అల్లు అర్జున్ నటించిన 'సరైనోడు' చిత్రంలో ద్వితీయ కథానాయికగా నటించిన కేథరిన్‌కు ఆ సినిమా ఘన విజయం తీసుకొచ్చింది. అలాగే రానా దగ్గుబాటి నటించిన 'నేనే రాజు నేనే మంత్రి' చిత్రంలోనూ కీలక పాత్ర పోషించి ప్రశంసలు అందుకుంది. అనంతరం కళ్యాణ్‌రామ్ నటించిన 'బింబిసార' చిత్రంలోనూ మరో కథానాయికగా నటించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.

## 'శ్రీనివాస మంగాపురం'
# ఓటీటీ హక్కులు ప్రైమ్‌కే

సూపర్‌స్టార్ కృష్ణ కుటుంబం నుంచి హీరోగా పరిచయమైన ఘట్టమనేని జయకృష్ణ నటించిన తొలి చిత్రం 'శ్రీనివాస మంగాపురం' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మహేష్‌బాబు అన్న, దివంగత నటుడు రమేష్‌బాబు తనయుడు జయకృష్ణ హీరోగా నటించడంతో ఈ చిత్రంపై మొదటి నుంచే ప్రత్యేక ఆసక్తి నెలకొంది. దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన ఈ చిత్రంలో బాలీవుడ్ నటి రాషా తడాని కథానాయికగా నటించారు. అశ్వినీదత్ సమర్పణలో 'చందమామ కథలు' పతాకంపై జెమినీ కిరణ్ నిర్మించిన ఈ చిత్రం జూలై 30న ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్ ప్రసార హక్కులను ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. ఈ విషయాన్ని చిత్ర ప్రారంభ శీర్షికల్లోనే చిత్రబృందం వెల్లడించింది. దీంతో థియేటర్లలో సినిమా చూసిన తర్వాత ఓటీటీలో ఎప్పుడు అందుబాటులోకి వస్తుందా అని ఎదురుచూస్తున్న ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, థియేటర్లలో విడుదలైన సుమారు నాలుగు వారాల తర్వాత ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారమయ్యే అవకాశం ఉంది. అయితే ప్రసార తేదీపై చిత్రబృందం లేదా ఓటీటీ సంస్థ నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. థియేటర్లలో సినిమా ప్రదర్శన, వసూళ్లను బట్టి తేదీని ప్రకటించే అవకాశం ఉన్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. జయకృష్ణ తొలి చిత్రం కావడం, అజయ్ భూపతి దర్శకత్వం వహించడం, రాషా తడాని కథానాయికగా నటించడం వంటి అంశాలు ఈ సినిమాపై ప్రత్యేక ఆసక్తిని పెంచాయి. భావోద్వేగభరితమైన కథనం, ఆకట్టుకునే దృశ్యాలు, సంగీతం ఈ చిత్రానికి ప్రధాన బలాలుగా నిలుస్తాయని చిత్రబృందం తెలిపింది. ఇటీవలి కాలంలో తెలుగు చిత్రాలకు థియేటర్లతో పాటు ఓటీటీ వేదికల్లోనూ మంచి ఆదరణ లభిస్తోంది. ఈ నేపథ్యంలో 'శ్రీనివాస మంగాపురం' కూడా థియేటర్లలో తన ప్రదర్శన పూర్తైన తర్వాత అమెజాన్ ప్రైమ్ వీడియో ద్వారా మరింత విస్తృత ప్రేక్షకులను చేరుకునే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.






# 'ప్యారడైజ్'కు జాన్వీ దూరం
## కాయదు లోహర్‌కు అవకాశం

నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ప్యారడైజ్'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' విజయవంతమైన తర్వాత దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, నాని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న రెండో చిత్రం కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక ఆసక్తి కనిపిస్తోంది.

**'దసరా', 'హాయ్ నాన్న', 'సరిపోదా శనివారం' విజయాల తర్వాత నాని మరోసారి విభిన్న కథతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న ఈ చిత్రంలో ప్రముఖ నటుడు మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తుండగా, సంపూర్ణేష్ బాబు కూడా మరో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు.**

ఈ చిత్రంలో కథానాయికగా ప్రస్తుతం కాయదు లోహర్ నటిస్తున్నారు. అయితే తొలుత ఈ పాత్ర కోసం బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌ను సంప్రదించినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఇతర చిత్రాలతో బిజీగా ఉండటంతో తేదీలు సర్దుబాటు కాకపోవడంతో ఆమె ఈ చిత్రాన్ని అంగీకరించలేదని సమాచారం. దీంతో ఆ పాత్రకు కాయదు లోహర్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.



# అభిమానికి అండగా వరుణ్ తేజ్

**మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్న అభిమానికి మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకొచ్చి మానవత్వాన్ని చాటారు. ఈ విషయం తెలిసిన తర్వాత అభిమానులు సోషల్ మీడియాలో వరుణ్ తేజ్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.**

అనంతపురం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, గుత్తి పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు సురేష్ పాటిల్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్నారని తెలుసుకున్న వరుణ్ తేజ్ వెంటనే స్పందించారు. తన తల్లి పద్మజ సహకారంతో హైదరాబాద్‌లోని సిటీ న్యూరో సెంటర్ వైద్యులను సంప్రదించి, ఆయనకు అత్యుత్తమ వైద్యం అందేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు, ఆసుపత్రిలో సురేష్ పాటిల్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించారు. చికిత్సకు అయ్యే మొత్తం వైద్య ఖర్చును వరుణ్ తేజ్ స్వయంగా భరించినట్లు ఆయన సన్నిహితులు తెలిపారు. సురేష్ పాటిల్ పూర్తిగా కోలుకుని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే వరకు ఆయన ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అండగా నిలిచినట్లు సమాచారం.

# మళ్లీ తెరపైకి ముక్త భరణి

**ఒకప్పుడు తమిళ, మలయాళ చిత్రాల్లో తన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న నటి ముక్త మరోసారి వార్తల్లో నిలిచారు. హీరో విశాల్ నటించిన 'భరణి' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు కూడా పరిచయమైన ఆమె, చాలా కాలం తర్వాత మళ్లీ సినిమాల్లో నటించేందుకు సిద్ధమవుతున్నారు. మలయాళ చిత్ర పరిశ్రమలో కథానాయికగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన ముక్త, తక్కువ సంఖ్యలో సినిమాల్లో నటించినప్పటికీ మంచి గుర్తింపు సంపాదించారు. తమిళంలోనూ పలు చిత్రాల్లో నటించి ప్రేక్షకుల అభిమానాన్ని పొందారు. తెలుగులో ఆమె నటించిన చిత్రం 'ఫోటో'. అయితే ఆ చిత్రం ఆశించిన విజయాన్ని అందుకోకపోవడంతో తెలుగు చిత్రాల్లో ఆమెకు పెద్దగా అవకాశాలు రాలేదు.**

తరువాత తమిళ, మలయాళ భాషల్లో కొన్ని చిత్రాల్లో నటించిన ముక్త, వివాహం అనంతరం సినీ రంగానికి దూరమయ్యారు. 2015లో గాయకురాలు రిమి టోనీ సోదరుడు రింకు టోమీని వివాహం చేసుకున్న ఆమె కుటుంబ జీవితానికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. సామాజిక మాధ్యమాల్లో చురుకుగా ఉండే ముక్త తరచూ తన కుటుంబానికి సంబంధించిన చిత్రాలను అభిమానులతో పంచుకుంటుంటారు. ఆమె కుమార్తె కూడా బాలనటిగా తెరపై కనిపించడం విశేషం. ఇన్నాళ్ల విరామం తర్వాత ముక్త ఇప్పుడు 'కురువై పాప' చిత్రంతో మళ్లీ సినీ రంగంలోకి అడుగుపెడు తున్నారు.

